TELUGULŌ MĀṬLĀḌUKUNDĀM

Let us speak in Telugu

(With transliteration and English translation)

C P Brown Academy

The Alpha Foundation

Hyderabad, India

telugulō māṭlāḍukundām
Managing Editor: GRK Murty
Senior Consultant: M Hanumantha Rao
Original in Telugu: D Sujatha Devi
Translator: Y V Ramakotaiah

Editorial Support:
Y Anand, V Aruna Devi
Chief Visualizer: A Bangaru Babu
Cover Design and Illustrations: B Anjaneyulu
@ 2008 C P Brown Academy. All Rights Reserved.

Every effort has been made to make this book the most accurate, veritable and helpful means of its kind. However, the publisher regrets any error that may yet have crept in. The information contained in this book is merely for reference and must not be taken as having authority of or binding in any way on the authors, editor, publisher or sellers.

Neither this book nor any part of it may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopying, microfilming and recording or by any information storage or retrieval system, without prior permission in writing from the copyright holder.

Trademark notice: Product or corporate names may be trademarks or registered trademarks, and are used only for identification and explanation without intent to infringe.

Only the publishers can export this book from India. Infringement of this condition of sale will lead to civil and criminal prosecution.
First Edition: 2008

Printed in India

Published by

C P Brown Academy
The Alpha Foundation
Flat # 104, Nirmal Towers,
Megacity # 200, Dwarakapuri Colony,
Punjagutta, Hyderabad - 500 082, India.
Website: www.alphacharities.org, www.cpbrownacademy.org

Printed at:
M/s. ICIT Software Centre Private Ltd.
1, Technocrat Industrial Estate
Balanagar Cross Roads
Hyderabad-500 037, India.

Preface

This is the fourth module in the series that is being brought out by CP Brown Academy to facilitate self-learning of Telugu – reading and writing – through Roman script. The first module in the series, *Varṇamāla,* taught how to identify and write Telugu alphabet. The second module, *Śabdamāla,* was about Telugu words. In the third module, *Vākyanirmāṇamu*, framing of sentences using the learnt words was discussed. Now, we are confronted with the most difficult challenge – that of the practice of talking in Telugu. So, let us practice it, for nothing can ever be learned except by practice.

This module provides you with the basic approach and premise to converse in Telugu. It provides you a template, around which you can weave your dialogue that best suits the different contexts – talking to people from within the family, neighborhood, and perhaps, ultimately, from the society at large.

Learning is after all a personal experience. It can only be realised by one's own effort – by one's own practice. What this module can, at best, do is to provide you with the rudimentary nuances and etiquettes associated with the usage of language for maintaining beauty and grace in conversation.

Practicing conversation in Telugu, or for that matter in any language, essentially calls for 'discipline'. It calls for regular practice – till at least the going gets good. But beware that we, the modern men, as Erich Fromm said, are little self-disciplined 'outside of the sphere of work'.

'Fear of making a joke of oneself' by talking disjointedly is one syndrome that is more likely to make a learner of any language give it up half the way. That is where 'patience' and 'perseverance' become the deciding factors of learning. Imagine the joy that one gets in communicating with one's kith and kin in a language that is innate to them – visualize the sense of belongingness that such communication engenders. It would be a sheer delight to practice a language that has most of its words ending in the sound 'oo', giving it a very sing-song like sound.

It is our earnest hope that the series would facilitate easy learning of Telugu on one's own. However, we solicit feedback on all these modules so as to make them more user-friendly and effective in enhancing one's ability to communicate in Telugu.

GRK Murty

Transliteration Scheme of Telugu Alphabet

Vowels (అచ్చులు: Acculu)

అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ
a	ā	i	ī	u	ū
ఋ	ౠ	ఌ	ౡ	ఎ	ఏ
ṛu	ṛū	.lu	.lū	e	ē
ఐ	ఒ	ఓ	ఔ	అం	అః
ai	o	ō	au	aṃ	aḥ

Consonants (హల్లులు: Hallulu)

క	ఖ	గ	ఘ	ఙ	
k	kh	g	gh	ṅ	
చ	ఛ	జ	ఝ	ఞ	
c	ch	j	jh	ñ	
ట	ఠ	డ	ఢ	ణ	
ṭ	ṭh	ḍ	ḍh	ṇ	
త	థ	ద	ధ	న	
t	th	d	dh	n	
ప	ఫ	బ	భ	మ	
p	ph	b	bh	m	
య	ర	ల	ళ	వ	
y	r	l	ḷ	v	
శ	ష	స	హ	క్ష	ఱ
ś	ṣ	s	h	ksh	ṛ

telugulō māṭlāḍukundām

తెలుగులో మాట్లాడుకుందాం

Let us speak in Telugu

ē dēśamēginā endukāliḍinā
ē pīṭhamekkinā evvarēmaninā
pogaḍarā nī talli bhūmi bhāratini
niluparā nī jāti ninḍu gauravamu.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము

This is a very popular Telugu song written by Rāyaprōlu Subbā Rāo a famous poet of the 20th century. It says : "Wherever you go and whatever position you occupy, sing the praises of your glorious motherland and keep its flag flying aloft".

mundugā oka māṭa
ముందుగా ఒక మాట
A word in advance

caduvu kōsamō, udyōgam kōsamō janmabhūmiki dūrangā unnappuḍu akkaḍa ē bhāṣa māṭlāḍutārō ā bhāṣa manam māṭlāḍāli. alā mana māṭṛubhāṣanu upayōgincaḍam taggipōtundi.

చదువు కోసమో, ఉద్యోగం కోసమో జన్మభూమికి దూరంగా ఉన్నప్పుడు అక్కడ ఏ భాష మాట్లాడుతారో ఆ భాష మనం మాట్లాడాలి. అలా మన మాతృభాషను ఉపయోగించడం తగ్గిపోతుంది.

When one proceeds to other lands, where one's mother tongue is not spoken, for studies or for employment, willy nilly, one has to use the other languages to make oneself understood. Occasions for the use of the mother tongue may become fewer.

kāni telugu kuṭumbālu kalisinappuḍu telugulō māṭlāḍukunṭē enta ānandam! anduku ī pustakam upayōgapaḍālani mā si. pi. braun akāḍamī abhilāṣa. cadavanḍi, mī pillalatō cadivincanḍi.

కాని తెలుగు కుటుంబాలు కలిసినప్పుడు తెలుగులో మాట్లాడుకుంటే ఎంత ఆనందం! అందుకు ఈ పుస్తకం ఉపయోగపడాలని మా సి. పి. బ్రౌన్ అకాడమీ అభిలాష. చదవండి, మీ పిల్లలతో చదివించండి.

How wonderful would it be for the Telugu families to converse in Telugu when they meet other Telugu speaking families on social occasions! C.P. Brown Academy, Hyderabad, hopes and wishes that this book would be useful for such purposes. Read this and get your children to read it.

idi mā lerning kiṭlō nālgava pustakam. modaṭi mūḍu 'varṇamāla'–'varṇamāla vark buk', 'śabdamāla', 'vākyanirmāṇamu' mīru cadivē unṭāru. ī pustakamulō nitya jīvitamulō edurayyē anēka sandarbhālalō ē vidhamgā māṭlāḍutunṭāmō, cinna cinna sambhāṣaṇala rūpamlō ivvaḍam jarigindi. telugulō māṭlāḍaḍāniki idi mīku upayōgapaḍavaccu. prayatnincanḍi.

ఇది మా లెర్నింగ్ కిట్‌లో నాల్గవ పుస్తకం. మొదటి మూడు 'వర్ణమాల'-'వర్ణమాల వర్క్‌బుక్', 'శబ్దమాల', 'వాక్యనిర్మాణము' మీరు చదివే ఉంటారు. ఈ పుస్తకంలో నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక సందర్భాలలో ఏ విధంగా మాట్లాడుతుంటామో, చిన్న చిన్న సంభాషణల రూపంలో ఇవ్వడం జరిగింది. తెలుగులో మాట్లాడడానికి ఇది మీకు ఉపయోగపడవచ్చు, ప్రయత్నించండి.

This book is the 4th in our learning kit series. We presume that you might have read the first three books–'Varṇamāla'–workbook on 'Varṇamāla', 'Śabdamāla' and 'Vākyanirmāṇamu'. It provides you with different model sentences that are useful in day-to-day life in the form of short dialogues. If practised regularly, you will be fluent in Telugu.

mana illu–mana kuṭumbam–bandhuvulu

మన ఇల్లు - మన కుటుంబం - బంధువులు

Our home–our family–relatives



mana andariki oka illu unṭundi kadā! ā inṭlō evarevaru unṭārō mīku telusu.

మన అందరికి ఒక ఇల్లు ఉంటుంది కదా! ఆ ఇంట్లో ఎవరెవరు ఉంటారో మీకు తెలుసు.

We all have our homes, don't we? And you know who reside in them.

amma, nānna unṭāru, akka unḍoccu, celli unḍoccu.

అమ్మ, నాన్న ఉంటారు, అక్క ఉండొచ్చు, చెల్లి ఉండొచ్చు.

There will be mother and father.

There may be an elder sister or younger sister.

annayya, tammuḍu kūḍā unḍoccu.

అన్నయ్య, తమ్ముడు కూడా ఉండొచ్చు.

There may be Annayya (elder brother) and Tammuḍu (younger brother), too.

inkā cālā mandi iṇṭiki vastū pōtunṭāru. vāḷḷantā mana cuṭṭālu, snēhitulu.

ఇంకా చాలా మంది ఇంటికి వస్తూ పోతుంటారు. వాళ్ళంతా మన చుట్టాలు, స్నేహితులు.

In addition, many people visit our house. They are all our relatives and friends.

nānna vāḷḷa ammā, nānnā manaku nānamma, tātayya avutāru.

నాన్న వాళ్ళ అమ్మా, నాన్నా మనకు నానమ్మ, తాతయ్య అవుతారు.

Our father's mother is nānamma (grandma), and his father is tātayya (grandpa)

amma vāḷḷa ammā, nānnā manaku ammamma, tātayya avutāru.

అమ్మ వాళ్ళ అమ్మా, నాన్నా మనకు అమ్మమ్మ, తాతయ్య అవుతారు.

Likewise, our mother's mother is Ammamma (granny or grandmother) for us, and her father is tātayya (maternal grandpa).

nānnaku annayya ayitē peddanānna, tammuḍaitē cinnānna avutāru.

cinnānnanu kondaru bābāi ani kūḍā pilustāru.

నాన్నకు అన్నయ్య అయితే పెద్దనాన్న, తమ్ముడైతే చిన్నాన్న అవుతారు.

చిన్నాన్నను కొందరు బాబాయ్ అని కూడా పిలుస్తారు.

Our father's elder brother is Peddanānna for us; and his younger brother is Chinnānna. He is also called 'bābāi'.

peddanānna bhārya peddamma avutundi. bābāyi bhārya pinni avutundi.

పెద్దనాన్న భార్య పెద్దమ్మ అవుతుంది. బాబాయి భార్య పిన్ని అవుతుంది.

The wife of peddanānna is peddamma, and bābāi's wife is pinni.

nānnaku akkā, celli unṭē vāḷḷu manaku atta avutāru.
vāḷḷanu mēnattalu anṭāru.

నాన్నకు అక్కా, చెల్లి ఉంటే వాళ్ళు మనకు అత్త అవుతారు.

వాళ్ళను మేనత్తలు అంటారు.

If our father has elder and younger sisters, we call them 'attalu'.

They are also known as mēnattalu.



atta bharta māmayya.

అత్త భర్త మామయ్య.

The husband of atta(aunty) is māmayya.

amma vāḷḷa akka kūḍā peddamma avutundi. cellelu pinni avutundi.

అమ్మ వాళ్ళ అక్క కూడా పెద్దమ్మ అవుతుంది. చెల్లెలు పిన్ని అవుతుంది.

Mother's elder sister is also called peddamma. Her younger sister is known as pinni.

amma vāḷḷa annayya, tammuḍu māmayyalu avutāru.

vāḷḷanu mēnamāmalu anṭāru

అమ్మ వాళ్ళ అన్నయ్య, తమ్ముడు మామయ్యలు అవుతారు.

వాళ్ళను మేనమామలు అంటారు.

Mother's elder brother and younger brother are māmayyalu(uncles). They are also known as mēnamāmalu.

māmayya bhārya kūḍā atta avutundi.

మామయ్య భార్య కూడా అత్త అవుతుంది.

The wife of māmayya is also called atta(aunty).

inkā mana tātayyalaku, annayyalu unṭē pedda tātayyalu, tammuḷḷu unṭē vāḷḷantā manaku cinna tātayyalu avutāru.

ఇంకా మన తాతయ్యలకు అన్నయ్యలు ఉంటే పెద్ద తాతయ్యలు, తమ్ముళ్ళు ఉంటే వాళ్ళంతా మనకు చిన్న తాతయ్యలు అవుతారు.

If our tātayyalu (grandfathers) have elder brothers they are called elder grandfathers; and if they have younger brothers they are called younger tātayyalu (grandfathers).

alāgē ammammaku, nānammaku akkalu, celleḷḷu unṭē

vāḷḷantā manaku ammammalu, nānammalu avutāru

అలాగే అమ్మమ్మకు, నానమ్మకు అక్కలు, చెల్లెళ్ళు ఉంటే

వాళ్ళంతా మనకు అమ్మమ్మలు, నానమ్మలు అవుతారు.

So also, if ammamma (grandma) and nānamma (granny) have elder sisters and younger sisters, they are all ammammalu (grandmas) and nānammalu (grannies)for us.

palakarimpu

1. పలకరింపు

Greeting

evaraina iddaru krottavāḷḷu kalisinapuḍu vāḷḷa sambhāṣaṇalō aḍigē modaṭi praśna 'mī pērēmiṭi?' ani. mīrainā krottavāḷḷanu kalisinapuḍu adē aḍugutāru kadā!

ఎవరైన ఇద్దరు క్రొత్తవాళ్ళు కలిసినపుడు వాళ్ళ సంభాషణలో అడిగే మొదటి ప్రశ్న 'మీ పేరేమిటి?' అని. మీరైనా క్రొత్తవాళ్ళను కలిసినపుడు అదే అడుగుతారు కదా !

Whenever two strange people meet the first question they ask is, "What is your name?" Even when you meet a stranger, you too will ask him the same question.

ikkaḍa amala, sīta elā māṭlāḍukunṭunnārō cūḍanḍi.

ఇక్కడ అమల, సీత ఎలా మాట్లాడుకుంటున్నారో చూడండి.

Look, how Amala and Sita are conversing :

amala : nā pēru amala. nēnu vivēkānanda vidyālayamlō nālugava taragati caduvutunnā. nī pērēmiṭi?

అమల : నా పేరు అమల. నేను వివేకానంద విద్యాలయంలో నాలుగవ తరగతి చదువుతున్నా. నీ పేరేమిటి?

Amala: I am Amala. I am studying in Standard IV in Vivekananda Vidyalayam. May I know your name?

sīta : nā pēru sīta.

సీత : నా పేరు సీత.

Sita : I am Sita.

amala : ēm caduvutunnāvu?

అమల : ఏం చదువుతున్నావు?

Amala: What class are you studying in?

sīta : mūḍava taragati.

సీత : మూడవ తరగతి.

Sita : Standard III.

amala : ē baḍilō caduvutunnāvu?

అమల : ఏ బడిలో చదువుతున్నావు?

Amala : What is the name of your school?

sita : śaradā bālikā pāṭhaśāla.

సీత : శారదా బాలికా పాఠశాల.

Sita : Śāradā Bālikā Pāṭhaśāla.

"nī pērēmiṭi?" ani evarinainā aḍigēṭappuḍu mundu mī pēru ceppaḍam manci paddhati

"నీ పేరేమిటి?" అని ఎవరినైనా అడిగేటప్పుడు ముందు మీ పేరు చెప్పడం మంచి పద్ధతి.

It is courteous to tell the other person your name before asking his or her name.



mī inṭiki evarainā vaccinappuḍu sambhāṣaṇa māmūlugā ilā unḍoccu:

1.2 మీ ఇంటికి ఎవరైనా వచ్చినప్పుడు సంభాషణ మామూలుగా యిలా ఉండొచ్చు:

When someone comes to your house, the dialogue may be somewhat like this:

ranga : ranḍi. māmayyā! kūrcōnḍi.

రంగ : రండి. మామయ్యా ! కూర్చోండి.

Ranga: Come māmayya (uncle)! Please sit down.

māmayya : bāvunnāvā? rangā !

మామయ్య : బావున్నావా? రంగా !

māmayya : How do you do, Ranga?

ranga : bāvunnānanḍī, attayya rālēdēm?

రంగ : బావున్నానండీ, అత్తయ్య రాలేదేం?

Ranga : Fine, uncle. How is it that Attayya has not come?

māmayya : mī attayyaku intlō pani undaṭa, rālēdu. nuvvu bāgā caduvutunnāvā?

మామయ్య : మీ అత్తయ్యకు ఇంట్లో పని ఉందట, రాలేదు. నువ్వు బాగా చదువుతున్నావా?

Mamayya: You see, she has a lot of work at home. So, she could not come. How are your studies going on?

ranga : ī nela parīkshalō nēnē fasṭu māmayyā!

రంగ : ఈ నెల పరీక్షలో నేనే ఫస్టు మామయ్యా !

Ranga : I stood first in the examinations held this month, māmayyā!

māmayya : alāgā, mancidi. alāgē bāgā caduvukō.

మామయ్య : అలాగా, మంచిది. అలాగే బాగా చదువుకో.

mamayya : Good! Keep it up.

ranga : sarē māmayyā!

రంగ : సరే మామయ్యా!

Ranga : Okay, māmayyā!

mīru bayaṭaku veḷḷinapuḍu telisinavāḷḷu kanabaḍitē sambhāṣaṇa ilā unḍoccu:

1.3 మీరు బయటకు వెళ్ళినపుడు తెలిసినవాళ్ళు కనబడితే సంభాషణ యిలా ఉండొచ్చు:

When you go out and meet someone you know, the conversation may be somewhat like this:

ramaṇa: rājā! elā unnāvu? ninnu cūsi cālā rōjulaindi.

రమణ : రాజా! ఎలా ఉన్నావు? నిన్ను చూసి చాలా రోజులైంది.

Ramaṇa : Hello Raja! How do you do? It has been a long time since I last saw you.

rājā : nuvvelā unnāvu? asalu mā inṭivaipu rāvaḍam lēdēm?

రాజా : నువ్వెలా ఉన్నావు? అసలు మా ఇంటివైపు రావడం లేదేం?

Rājā : How about you? How come you are not at all coming to our house?

ramana : vīlu kāvaḍam lēdu. ninnu ikkaḍa kalavaḍam nāku cālā santōṣangā undi.

రమణ : వీలు కావడం లేదు. నిన్ను ఇక్కడ కలవడం నాకు చాలా సంతోషంగా ఉంది.

Ramaṇa : Of late, I am a bit busy. I am really happy to meet you here.

mana samskṛuti

2. మన సంస్కృతి

Our culture



evarinī noppincakunḍā mātḷāḍaḍam vīlainantavarakū mancidi.

ఎవరినీ నొప్పించకుండా మాట్లాడడం వీలయినంతవరకూ మంచిది.

Remember, it is good to speak without hurting anybody's feelings.

mana pani manam cēsukōvāli. itarulaku antarāyam kalagakunḍā cūsukōvāli.

మన పని మనం చేసుకోవాలి. ఇతరులకు అంతరాయం కలగకుండా చూసుకోవాలి.

We should always mind our business and not disturb others.

eduṭivāritō pani unṭē maryādagā anumati aḍagāli.

ఎదుటివారితో పని ఉంటే మర్యాదగా అనుమతి అడగాలి.

When we have any work with others, we should courteously ask for their permission.

alā namratagā naḍucukōvaḍamē manci paddhati.

అలా నమ్రతగా నడుచుకోవడమే మంచి పద్ధతి.

That is the best policy.

ēdainā pani unṭē adi cēyanḍi, idi cēyanḍi ani ājñāpincagūḍadu.

ఏదైనా పని ఉంటే అది చేయండి, ఇది చేయండి అని ఆజ్ఞాపించగూడదు.

If you have any work to be done, don't dectate to others, 'do this, do that'.

vīlaitē cēstārā? ani aḍagaḍam bāguṇṭundi.

వీలయితే చేస్తారా? అని అడగడం బాగుంటుంది.

The decent way to ask is : "Will you please do it?"

dayacēsi, lēka daya unci, ani cepitē maryādagā unṭundi.

'దయచేసి', లేక 'దయ ఉంచి', అని చెపితే మర్యాదగా ఉంటుంది.

Or "Kindly do it".

telugu sambhāṣaṇallō ekkuva upayōgincē māṭa, mīrēmī anukōkapōtē ani,

తెలుగు సంభాషణల్లో ఎక్కువ ఉపయోగించే మాట, 'మీరేమీ అనుకోకపోతే' అని,

In Telugu conversations, one frequently used expression is, 'If you don't mind'.

ēmī anukōkanḍi, marōlā bhāvincakanḍi ani aḍagāli

'ఏమీ అనుకోకండి', 'మరోలా భావించకండి' అని అడగాలి.

The variants are : "Don't think otherwise"; "I hope you won't feel otherwise".

pēru civara 'gāru' ani cērcaḍam mana telugu vāri paddhati.

పేరు చివర 'గారు' అని చేర్చడం మన తెలుగు వారి పద్ధతి.

In Telugu culture, 'gāru' is an honorific plural suffixed to a name. For instance,

'Mūrti gārū, iṭu ranḍi'.

మూర్తిగారూ, ఇటు రండి.

Murty gārū, please come here.

sītagārū, ā kiṭikī teravaṇḍi.

సీతగారూ, ఆ కిటికీ తెరవండి.

Sita gārū, if you don't mind please open that window a little.

ilā pēruku civara gāru kaluputām. varasalatō pilustū ilā anṭām.

2.1 ఇలా పేరుకు చివర గారు కలుపుతాం. వరసలతో పిలుస్తూ ఇలా అంటాం:

The gāru suffix is also used for older relatives .

vadinagārū, nāku ṭī istārā?

వదినగారూ, నాకు టీ ఇస్తారా?

Vadina gārū, (honoured sister-in-law), will you please give me some tea?

māmayyagārū, mī kōsam evarō vaccāru.

మామయ్యగారూ, మీ కోసం ఎవరో వచ్చారు.

Māmayya gārū (honoured father-in-law), someone has come for you.

attayyagārū, mīru guḍiki veḷḷē vēḷaindi.

అత్తయ్యగారూ, మీరు గుడికి వెళ్లే వేళయింది.

Attayya gārū (honoured mother-in-law), it is time for you to go to the temple.

byānklō

2.2 బ్యాంక్‌లో

In the bank

dayacēsi okasāri mī kalam istārā?

దయచేసి ఒకసారి మీ కలం ఇస్తారా?

Will you please give your pen for a moment?

alāgē tīsukōnḍi.

అలాగే తీసుకోండి.

Yes, you can take it.

idigōnḍi mī kalam, nā valla mīku ālasyamaindi.

ఇదిగోండి మీ కలం, నా వల్ల మీకు ఆలస్యమయింది.

Here is your pen, please take it back. Sorry, you are delayed on my account.

paravālēdu. dānikēmundilenḍi.

పరవాలేదు. దానికేముందిలెండి.

Never mind. What does it matter!

railu peṭṭelō

2.3 రైలు పెట్టెలో

In the railway compartment

mīrēmī anukōkapōtē ā kiṭikī koncem mūstārā? nāku caligāli paḍadu.

మీరేమీ అనుకోకపోతే ఆ కిటికీ కొంచెం మూస్తారా? నాకు చలిగాలి పడదు.

If you don't mind, will you please close the window? I am susceptible to cold.

alāgēnanḍī.

అలాగేనండీ.

As you wish.

mīku gāli kāvālēmō, tīsi uncanā?

మీకు గాలి కావాలేమో? తీసి ఉంచనా?

I don't know, if you want breeze; shall I keep the window open?

parvālēdanḍī, sarduku pōgalanu.

పరవాలేదండీ, సర్దుకు పోగలను.

Never mind; I can adjust.

mīru enta mancivāru!

మీరు ఎంత మంచివారు.

How nice you are!

ayyō! intamātrānikēnā? ēm paravālēdu.

అయ్యో! ఇంతమాత్రానికేనా? ఏం పరవాలేదు.

This is such a simple thing. You should not take it as a favour.

evarinṭikainā vastāmani ceppi veḻḻalēkapōtē ā viṣayam vāḻḻaku ceppaḍam maryāda.

2.4 ఎవరింటికైనా వస్తామని చెప్పి వెళ్ళలేకపోతే ఆ విషయం వాళ్ళకు చెప్పడం మర్యాద.

If we promise to visit somebody's house, and fail to do so, it will be courteous to tell the reason.

ninna sāyantram mī inṭiki vastānani ceppānu.

నిన్న సాయంత్రం మీ ఇంటికి వస్తానని చెప్పాను.

I promised to visit your house last evening.

kānī rālēkapōyānu. ēmī anukōkanḍi.

కానీ రాలేకపోయాను. ఏమీ అనుకోకండి.

But I could not make it. Don't think otherwise.

paravālēdu. vīlu kānappuḍu ēm cēstām?

పరవాలేదు. వీలు కానప్పుడు ఏం చేస్తాం?

Never mind. What can one do when something unforeseen happens?

* * *

rama inṭlō pūjaku ī rōju rālēnu. ēmī anukōvaddani ceppanḍi.

రమ ఇంట్లో పూజకు ఈ రోజు రాలేను. ఏమీ అనుకోవద్దని చెప్పండి.

I cannot attend the puja (worship) at Rama's house today. Please tell her not to take it amiss.

sarēnanḍi. alāgē cebutānu.

సరేనండి. అలాగే చెబుతాను.

All right, I will tell her so.

* * *

manam evarinuncainā sahāyam korutunnappuḍu sambhāṣaṇa ī vidhangā unṭunḍi:

2.5 మనం ఎవరినుంచైనా సహాయం కోరుతున్నప్పుడు సంభాషణ ఈ విధంగా ఉంటుంది:

When we seek help from anybody, the conversation will be somewhat like this:

nī pustakam tīsukuni samayāniki ivvalēkapōyānu.

నీ పుస్తకం తీసుకుని సమయానికి ఇవ్వలేకపోయాను.

Sorry, I could not return your book on time.

nuvvu sarē anṭē ō viṣayam aḍugutānu.

నువ్వు సరే అంటే ఓ విషయం అడుగుతాను.

If you don't mind, I would like to ask you one thing.

mīru aḍigitē kādanṭānā !

మీరు అడిగితే కాదంటానా !

If you ask, can I say 'no'?

śrama anukōkapōtē, ī selavucīṭi mā baḍilō istārā?

శ్రమ అనుకోకపోతే, ఈ సెలవుచీటి మా బడిలో ఇస్తారా?

If it is not inconvenient to you, will you please give this leave letter in our school?

ayyō! śrama ēmilēdu. tappakunḍā istānu.

అయ్యో! శ్రమ ఏమీలేదు. తప్పకుండా ఇస్తాను.

No inconvenience at all. I will definitely give it.

ilānṭi vākyālannī vinayānni teliyajēstāyi.

ఇలాంటి వాక్యాలన్నీ వినయాన్ని తెలియజేస్తాయి.

All such sentences denote modesty or propriety of conduct.

evarainā manaku ō pani cēsi peṭṭinapuḍu kṛutajñatalu teliyacēyaḍam mana samskārānni teliyajēstundi.

ఎవరైనా మనకు ఓ పని చేసి పెట్టినపుడు కృతజ్ఞతలు తెలియచేయడం మన సంస్కారాన్ని తెలియజేస్తుంది.

When anybody does a favour to us in any manner, we express our gratitude. That shows our refinement.

aṭuvanṭi samskārānni mīru alavāṭu cēsukōnḍi.

అటువంటి సంస్కారాన్ని మీరు అలవాటు చేసుకోండి

Cultivate such refined qualities.

mīru ekkaḍa unnā ēmi cēsinā mī māṭa tīru mīku gauravam tecci peḍutundi.

'nōru mancidaitē ūru mancidi autunda'ni telugulō oka sāmeta undi.

మీరు ఎక్కడ ఉన్నా ఏమి చేసినా మీ మాట తీరు మీకు గౌరవం తెచ్చి పెడుతుంది.

'నోరు మంచిదైతే ఊరు మంచిది ఔతుంద'ని తెలుగులో ఒక సామెత ఉంది.

No matter where you are, and what you do, your polite manner of speaking brings you appreciation. This idea is well brought out in a Telugu proverb, "Tame your tongue and the town will be nice to you".

cinna cinna sambhāṣaṇalu

3. చిన్న చిన్న సంభాషణలు

Short dialogues

sādhāraṇangā pratirōju māṭlāḍukunē māṭalalō pedda pedda vākyālu avasaram unḍadu. cinna cinna māṭalatō spaṣṭangā ceppavaccu.

సాధారణంగా ప్రతిరోజు మాట్లాడుకునే మాటలలో పెద్ద పెద్ద వాక్యాలు అవసరం ఉండదు. చిన్న చిన్న మాటలతో స్పష్టంగా చెప్పవచ్చు.

We do not use long sentences in day-to-day conversations. We express our ideas in short and simple words.

nātō ītaku vastāvā? ani nī snēhituḍu aḍigitē nītō ītaku vastānu ani ceppavalasina avasaram lēdu. vastānu lēka rānu ani cebitē cālu.

నాతో ఈతకు వస్తావా? అని నీ స్నేహితుడు అడిగితే నీతో ఈతకు వస్తాను అని చెప్పవలసిన అవసరం లేదు. వస్తాను లేక రాను అని చెబితే చాలు.

If your friend asks you, "Will you come with me to swim", you need not say, "Yes, I will come along with you for swimming". It is lengthy.

You can just say, "Yes" or "No".

idigō, ilā

ఇదిగో, ఇలా

Here are some examples:

gōpāl : ninnaṭi hōmvark cēśāvā?

గోపాల్ : నిన్నటి హోమ్‌వర్క్ చేశావా?

Gōpāl : Did you do your yesterday's homework?

saraḷa : lēdu.

సరళ : లేదు.

Saraḷa : No.

gōpāl : rēpu pārkuku veḷdāmā?

గోపాల్ : రేపు పార్కుకు వెళ్దామా?

Gōpāl : Shall we go to the park tomorrow?

saraḷa: sarē.

సరళ : సరే.

Saraḷa: Yes.

gōpāl : ṭīcar gālipaṭam gurinci aḍigitē ceppalēdēnṭi?

గోపాల్ : టీచర్ గాలిపటం గురించి అడిగితే చెప్పలేదేంటి?

Gōpāl : Why didn't you answer when the teacher asked you to tell something about a kite?

saraḷa: bāgā gurtu lēdu.

సరళ : బాగా గుర్తు లేదు.

Saraḷa : I could not recollect the details.

gōpāl : ninnaṭi nunci adokalā unnāvu. ēmaindi saraḷā?

గోపాల్ : నిన్నటి నుంచి అదొకలా ఉన్నావు. ఏమైంది సరళా?

Gōpāl : You have been looking rather dull since yesterday. What is the matter, Sarala?

saraḷa : anta tīvramaina viṣayam kādulē gōpāl.

సరళ : అంత తీవ్రమైన విషయం కాదులే గోపాల్.

Saraḷa : Nothing serious, Gōpāl.

gōpāl : śrīnivās iṇṭiki veḷdāmā? vāḍu vayōlin konukkunnāḍaṭa, cūddām.

గోపాల్ : శ్రీనివాస్ ఇంటికి వెళ్దామా? వాడు వయొలిన్ కొనుక్కున్నాడట, చూద్దాం

Gōpāl : Shall we go to Śrīnivās' house? It seems he has bought a violin. Let us go and see it .

saraḷa : sarē veḷdām pada.

సరళ : సరే వెళ్దాం పద.

Saraḷa : Yes, let us go.

gōpāl : śrīnivās ī madhya cālā utsāhangā unṭunnādu kadū?

గోపాల్ : శ్రీనివాస్ ఈ మధ్య చాలా ఉత్సాహంగా ఉంటున్నాడు కదూ?

Gōpāl : Of late, Śrīnivās looks very enthusiastic, you know.

saraḷa : nēnantagā gamanincalēdu.

సరళ : నేనంతగా గమనించలేదు.

Saraḷa : I didn't notice him much.

gōpāl : śrīnivās unnāḍānḍī ?

గోపాల్ : శ్రీనివాస్ ఉన్నాడాండీ ?

Gōpāl : Is Śrīnivās at home?

amma : unnāḍu, ranḍi kūrcōnḍi.

అమ్మ : ఉన్నాడు, రండి కూర్చోండి.

Mother : Yes. Come in and sit.

gōpāl : adigō śrīnivās vaccāḍu. are! vayōlin kūḍā teccāḍu !

గోపాల్ : అదిగో శ్రీనివాస్ వచ్చాడు; అరె! వయోలిన్ కూడా తెచ్చాడు!

Gōpāl : Look, here comes Śrīnivās. Good, he has brought his violin, too .

śrīnivās : nāku telusu. mīru vayōlin cūḍaḍāniki vaccārani.

శ్రీనివాస్ : నాకు తెలుసు. మీరు వయోలిన్ చూడడానికి వచ్చారని.

Śrīnivās : I know, you have come to see my violin.

gōpāl : okasāri vāyincarā!

గోపాల్ : ఒకసారి వాయించరా!

Gōpāl : Play on it once!

saraḷa : ā ... telisindi. idi mana prārdhanāgītam kadā!

సరళ : ఆ... తెలిసింది. ఇది మన ప్రార్థనాగీతం కదా!

Saraḷa : Ah! I know this is our prayer song, isn't it?

śrīnivās : avunu.

శ్రీనివాస్ : అవును.

Śrīnivās : Yes.

saraḷa : nāku cūpincavā elā vāyincālō !

సరళ : నాకు చూపించవా ఎలా వాయించాలో!

Saraḷa : Please tell me how to play on it.

gōpāl : nēnū nērcukunṭānurā.

గోపాల్ : నేనూ నేర్చుకుంటానురా.

Gōpāl : I will also learn.

saraḷa : nēnu kūḍā, ēdī? ekkaḍa elā paṭṭukōvalō ceppu.

సరళ : నేను కూడా. ఏదీ? ఎక్కడ ఎలా పట్టుకోవాలో చెప్పు.

Saraḷa : I too. Show me how to hold the violin and the bow.

śrīnivās : alā rādu. mundu sangīta svarālu nērcukōvāli.

శ్రీనివాస్ : అలా రాదు. ముందు సంగీత స్వరాలు నేర్చుకోవాలి.

Śrīnivās : You cannot play like that. We have to first learn the musical notes.

gōpāl : ēmiṭi! pāṭa pāḍakapōtē rādā?

గోపాల్ : ఏమిటి! పాట పాడకపోతే రాదా?

Gōpāl : What ! Cann't we learn it without knowing how to sing?

śrīnivās : pāṭakādu; svarālu.

శ్రీనివాస్ : పాటకాదు; స్వరాలు.

Śrīnivās : Not the faculty of singing. You must know the notes of the musical scale.

saraḷa: alāgaitē sa, ri, ga, ma, pā, lu nērcukōvālā?

సరళ : అలాగైతే స, రి, గ, మ, పా, లు నేర్చుకోవాలా?

Saraḷa : You mean to say we need to learn Sa, Ri, Ga, Ma, Pa?

śrīnivās : avunu.

శ్రీనివాస్ : అవును.

Śrīnivās : Exactly.

saraḷa : kāni manaku vīlavutundā? ē vēḷalō nērcukōvāli?

సరళ : కాని మనకు వీలవుతుందా? ఏ వేళలో నేర్చుకోవాలి?

Saraḷa : Is it possible? At what time should we learn it?

gōpāl : śrīnivās nērcukunnāḍu kadā. alāgē.

గోపాల్ : శ్రీనివాస్ నేర్చుకున్నాడు కదా. అలాగే.

Gōpāl : As Śrīnivas has learnt it.

saraḷa : ayitē sarē.

సరళ : అయితే సరే.

Saraḷa : It is OK, then.

gōpāl : nākō viṣayam telisindi saraḷā !

గోపాల్ : నాకో విషయం తెలిసింది సరళా !

Gōpāl : I have realised one thing, Sarala !

saraḷa : ēmiṭadi? ceppu.

సరళ : ఏమిటది? చెప్పు.

Saraḷa : What is it?

gōpāl : anṭē nāku sontangā teliyalēdanukō māmayya ceppāḍu.

గోపాల్ : అంటే నాకు సొంతంగా తెలియలేదనుకో, మామయ్య చెప్పాడు.

Gōpāl : I did not know it myself, māmayya (uncle) told me.

saraḷa : abbā ! asalu sangati ceppu bābū.

సరళ : అబ్బా ! అసలు సంగతి చెప్పు బాబూ.

Saraḷa : God! Come to the point.

gōpāl : mana pani manam saraina samayamlō cēsinā, ēdainā kotta viṣayam nērcukunnā utsāhangā unṭāmaṭa.

గోపాల్ : మన పని మనం సరైన సమయంలో చేసినా, ఏదైనా కొత్త విషయం నేర్చుకున్నా ఉత్సాహంగా ఉంటామట.

Gōpāl : When we finish our work on time, or learn a new thing we will be excited.

Saraḷa : nijamēnēmō.

సరళ : నిజమేనేమో.

Saraḷa : Maybe, true.

ī rōju sangītam nērcukōvālani anukunṭunnānu kadā, bhalē santōṣangā undi.

ఈ రోజు సంగీతం నేర్చుకోవాలని అనుకుంటున్నాను కదా, భలే సంతోషంగా ఉంది.

As I think of learning music today, I too feel very happy.

gōpāl : kāni anukunṭū unṭē cāladu... nērcukōvāli. sādhana cēyāli.

గోపాల్ : కాని అనుకుంటూ ఉంటే చాలదు... నేర్చుకోవాలి. సాధన చేయాలి.

Gōpāl : Just thinking is not enough. You must start learning, and practise studiously.

saraḷa : tappakunḍā cēstānu. nuvvu cūstāvugā.

సరళ : తప్పకుండా చేస్తాను. నువ్వు చూస్తావుగా.

Saraḷa : I will definitely do it. You will see it.

gōpāl : mancidi. nēnū cūstānu.

గోపాల్ : మంచిది. నేనూ చూస్తాను.

Gōpāl : Good. I will be watching your performance.

ājñ̃alu

4. ఆజ్ఞలు

Commands

manam konni samayālalō ājñ̃apūrvakangā māṭlādutām. manam ājñ̃alugā bhāvincakapōyinā avi ājñ̃āvācaka vākyālē.

మనం కొన్ని సమయాలలో ఆజ్ఞాపూర్వకంగా మాట్లాడుతాం. మనం ఆజ్ఞలుగా భావించకపోయినా అవి ఆజ్ఞావాచక వాక్యాలే.

We sometimes speak with a certain amount of authority; or express commands. Though they are not reckoned as serious commands, they are imperative in nature.

ājñ̃alu : ఆజ్ఞలు : Commands

udā: ఉదా: Eg :

iṭurā

ఇటురా

Come here.

ceppēdi vinu.
చెప్పేది విను.
Listen to what I say.

ikkaḍē unḍu.
ఇక్కడే ఉండు.
Wait here only.

ikkaḍa āgu
ఇక్కడ ఆగు
Stop here.

māṭlāḍaku
మాట్లాడకు
Do not talk.

idi tīsukō
ఇది తీసుకో
Take this.

adi ivvu
అది ఇవ్వు
Give it.

jāgrattagā unḍu.
జాగ్రత్తగా ఉండు.
Be careful.

nemmadigā māṭlāḍu
నెమ్మదిగా మాట్లాడు
Speak in low tones.

ī pani pūrtayyē varakū
marō pani cēyaku.
ఈ పని పూర్తయ్యే వరకూ
మరో పని చేయకు.
Until this work is completed, do not take up any other work.

ceppina vidhangānē ceyyi.
చెప్పిన విధంగానే చెయ్యి.
Do as you are told.

ā kalam ivvu.
ఆ కలం ఇవ్వు.
Give me that pen.

stēṣanku veḷḷi ṭikkeṭlu tīsukurā.
స్టేషన్‌కు వెళ్ళి టిక్కెట్లు తీసుకురా.
Go to the station and get the tickets.

rājuni rammani ceppu.
రాజుని రమ్మని చెప్పు.
Ask Rāju to come.

akkaḍaku veḷḷakanḍi.
అక్కడకు వెళ్ళకండి.
Don't go there.

ā viṣayam nāku ceppakanḍi.
ఆ విషయం నాకు చెప్పకండి.
Don't tell it to me.

mīrē ālōcinci oka nirṇayam tīsukōnḍi.
మీరే ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోండి.
Think over for yourself and take a decision.

abhyardhanalu

5. అభ్యర్థనలు

Requests or entreaties

manam ājñāpūrvakangā kondariki ceppāli. kāni andarikī kādu. anni samayāllōnu mīru avasarānni anusarinci pai vākyālaku 'dayacēsi', 'koncem', 'mī iṣṭam', 'okasāri', 'ēmī anukōkapōtē', anē māṭalu kalipi māṭlāḍitē avi abhyardhanalavutāyi.

మనం ఆజ్ఞాపూర్వకంగా కొందరికి చెప్పాలి. కాని అందరికీ కాదు. అన్ని సమయాల్లోను మీరు అవసరాన్ని అనుసరించి పై వాక్యాలకు 'దయచేసి', 'కొంచెం', 'మీ ఇష్టం', 'ఒకసారి', 'ఏమీ అనుకోకపోతే', అనే మాటలు కలిపి మాట్లాడితే అవి అభ్యర్థనలవుతాయి.

We can command some people. Not all. Depending upon the context and necessity, if you add such words as 'kindly', 'a bit', 'please', 'once', 'if you don't mind' either as prefix or suffix to the foregoing expressions given under the title "Commands", they become requests or entreaties.

peddavāḻḻatō mātḷāḍēṭappuḍu civara anḍi kalapaḍam valana maryāda iccinaṭlu, gauravangā aḍiginaṭlu unṭundi. pai vākyālu mīru alā mārci palakanḍi, enta maryādagā unṭundō mīkē telustundi.

పెద్దవాళ్ళతో మాట్లాడేటప్పుడు చివర 'అండి' కలపడం వలన మర్యాద ఇచ్చినట్లు, గౌరవంగా అడిగినట్లు ఉంటుంది. పై వాక్యాలు మీరు అలా మార్చి పలకండి. ఎంత మర్యాదగా ఉంటుందో మీకే తెలుస్తుంది.

When we speak to elders and respectable people, we must add "andi" at the end of the sentence to show our regard for them. Modify the commands mentioned earlier by adding these words. You will know how polite and dignified they sound.

dayacēsi ā panḍu ilā ivvanḍi.

దయచేసి ఆ పండు ఇలా ఇవ్వండి.

Kindly give me that fruit.

koncem ikkaḍa āganḍi

కొంచెం ఇక్కడ ఆగండి.

Please wait a bit here.

dayacēsi nemmadigā māṭlāḍanḍi.

దయచేసి నెమ్మదిగా మాట్లాడండి.

Talk in low tones, please.

ēmī anukōkunḍā ā pani nēnu ceppina vidhangānē cēyanḍi.

ఏమీ అనుకోకుండా ఆ పని నేను చెప్పిన విధంగానే చేయండి.

If you don't mind, do that work as I said.

koncem rājuni rammani cebutārā?

కొంచెం రాజుని రమ్మని చెబుతారా?

Would you mind asking Raju to come over here?

dayacēsi ā viṣayam nāku ceppakanḍi.

దయచేసి ఆ విషయం నాకు చెప్పకండి.

For God's sake, do not tell me that.

mī iṣṭam, mīrē oka nirṇayam tīsukōndi.

మీ ఇష్టం, మీరే ఒక నిర్ణయం తీసుకోండి.

Take your own decision, it is left to you.

oka māṭa cebutānu vinṭāvā?

ఒక మాట చెబుతాను వింటావా?

Would you care to listen to what I say?

dayacēsi nāku ṭī ivvu.

దయచేసి నాకు టీ ఇవ్వు.

Please give me some tea.

* īnāṭi telugulō ‘dayacēsi’ anē māṭaku badulu ‘plīj’ anē inglīshu padam vāḍaṭam paripāṭi aindi.

* ఈనాటి తెలుగులో ‘దయచేసి’ అనే మాటకు బదులు ‘ప్లీజ్’ అనే ఇంగ్లీషు పదం వాడటం పరిపాటి అయింది.

(Note: Nowadays, the English word 'please' is preferred to the Telugu word ‘dayacēsi’.)

prakaṭanalu–praśnalu

6. ప్రకటనలు - ప్రశ్నలు

Opinions – questions

konni viṣayālalō mana abhiprāyālu vyaktaparustām. anagā prakaṭistām. konni eduṭi vāritō cebutām. konni yathālāpamgā, anagā evarnī uddēśincakunḍā anṭām. avē māṭalu cinna mārputō praśnalagānū avutāyi.

కొన్ని విషయాలలో మన అభిప్రాయాలు వ్యక్తపరుస్తాం. అనగా ప్రకటిస్తాం. కొన్ని ఎదుటి వారితో చెబుతాం. కొన్ని యథాలాపంగా, అనగా ఎవర్నీ ఉద్దేశించకుండా అంటాం. అవే మాటలు చిన్న మార్పుతో ప్రశ్నలగానూ అవుతాయి.

When we give our opinion on some matters, it means we proclaim or reveal. We just tell something to others. Sometimes we casually say something without aiming at a particular person. The same statements with minor changes can be converted into interrogative sentences.

prakaṭanalu
ప్రకటనలు
Opinions

kāsēpaṭilō vānakurustundi.
కాసేపటిలో వానకురుస్తుంది.
It will rain shortly.

kāphī tāgaḍam mancidikādu.
కాఫీ తాగడం మంచిదికాదు.
It is not good to drink coffee.

ā sinimā bāgunḍadu.
ఆ సినిమా బాగుండదు.
That movie is not exciting.

kamala rēpu vastundi.
కమల రేపు వస్తుంది.
Kamala will come tomorrow.

ramaṇi bāgā rāstundi.
రమణి బాగా రాస్తుంది.
Ramaṇi writes well.

vānalō taḍistē jalubu cēstundi.
వానలో తడిస్తే జలుబు చేస్తుంది.
You will catch cold if you get drenched in rain.

praśnalu
ప్రశ్నలు
Questions

kāssēpaṭilō vānakurustundā?
కాస్సేపటిలో వానకురుస్తుందా?
Will it rain shortly?

kāphī tāgaḍam mancidi kādā?

కాఫీ తాగడం మంచిది కాదా?

Is it not good to drink coffee?

ā sinimā bāgunḍadā?

ఆ సినిమా బాగుండదా?

Is not that movie exciting?

vānalō taḍistē jalubu cēstundā?

వానలో తడిస్తే జలుబు చేస్తుందా?

Will it cause cold if drenched to the skin?

pai abhiprāya prakaṭanalu, cinna mārputō praśnalugā mārāyi.

పై అభిప్రాయ ప్రకటనలు, చిన్న మార్పుతో ప్రశ్నలుగా మారాయి.

Thus the affirmative statements mentioned earlier have become questions with some minor alterations.

māṭlāḍēṭappuḍu manam palikē tīrulōnē praśna dhvanistundi.

మాట్లాడేటప్పుడు మనం పలికే తీరులోనే ప్రశ్న ధ్వనిస్తుంది.

In speech, the question is expressed by means of intonation.

praśnārdhaka vākyālu rāsinappuḍu civara praśnārdhakam "?" cērcāli.

ప్రశ్నార్థక వాక్యాలు రాసినప్పుడు చివర ప్రశ్నార్థకం "?" చేర్చాలి.

The interrogative sentences when written carry a quetion mark at the end.

māṭlāḍagalavā?
7. మాట్లాడగలవా?
Can you speak?

mīru nērcukunnavannī upayōgistū galagala māṭlāḍanḍi, nāku vinālani undi.
kānī mīru galagalā māṭlāḍālanṭē inkā - konni sahāyaka padālu nērcukōvāli. avēmiṭanṭē

మీరు నేర్చుకున్నవన్నీ ఉపయోగిస్తూ గలగల మాట్లాడండి, నాకు వినాలని ఉంది.
కానీ మీరు గలగలా మాట్లాడాలంటే ఇంకా కొన్ని సహాయక పదాలు నేర్చుకోవాలి.
అవేమిటంటే

I would like to hear when you speak fluently using what you have learnt.
But to speak fluently you need to learn some more helping words or auxiliary verbs.

'galanu', 'vaccu', 'kāni', 'endukanṭe', 'anduvalana'—ivannī mīru nērcukunnavē

'గలను', 'వచ్చు', 'కాని', 'ఎందుకంటె', 'అందువలన'—ఇవన్నీ మీరు నేర్చుకున్నవే

You have already learnt about words like 'can', 'may', 'but', 'because', 'thereby'..

ayinā ipuḍu maṭlāḍi cūḍanḍi.
అయినా ఇపుడు మాట్లాడి చూడండి.
However, you try to speak now.

ī padālanu upayōginci elā māṭlāḍālō telusukundāmā?
ఈ పదాలను ఉపయోగించి ఎలా మాట్లాడాలో తెలుసుకుందామా?
Let us know how to speak using these words:

sītā ! nuvvu māmiḍi kāya tinagalavā?
సీతా ! నువ్వు మామిడి కాయ తినగలవా?
Sīta ! Can you eat a mango?

sagam mātramē tinagalanu. pūrtigā tinalēnu.
సగం మాత్రమే తినగలను. పూర్తిగా తినలేను.
I can only eat half of it. I cannot eat the entire fruit

ikkaḍa tinu anē kriya taruvāta 'galanu' anē padam kalipitē adi śaktini teliyajēstundi. 'lēnu' anē padam cēristē aśaktatanu teliyajēstundi.
ఇక్కడ తిను అనే క్రియ తరువాత 'గలను' అనే పదం కలిపితే అది శక్తిని తెలియజేస్తుంది. 'లేను' అనే పదం చేరిస్తే అశక్తతను తెలియజేస్తుంది.
The auxiliary verb 'can' indicates ability or capacity; and 'cannot' indicates inability or incapacity (a negative aspect).

lalitā ! prārthanāgītam pāḍagalavā?
లలితా! ప్రార్థనాగీతం పాడగలవా?
Lalita! Can you sing the prayer song?

ippuḍu pāḍalēnu.
ఇప్పుడు పాడలేను.
I cannot sing now.

rāmu! nīvu hākī āḍagalavā?
రాము! నీవు హాకీ ఆడగలవా?
Rāmu! Can you play hockey?

nēnu futbāl mātramē āḍagalanu. hākī āḍalēnu.
నేను ఫుట్‌బాల్ మాత్రమే ఆడగలను. హాకీ ఆడలేను.
I can only play football, not hockey.

latā! sāyantram mā iṇṭiki rāgalavā?

లతా! సాయంత్రం మా ఇంటికి రాగలవా?

Latā ! Can you come to our house this evening?

sāyantram rālēnu. sōmavāram rāgalanu.

సాయంత్రం రాలేను. సోమవారం రాగలను.

I cannot come this evening. I can come on Monday.

mā iṇṭiki vastāvā? ani aḍigitē, 'vastānu' ani cebutām.
vīlukākapōtē 'rānu' ani cēbutām.
మా ఇంటికి వస్తావా? అని అడిగితే, 'వస్తాను' అని చెబుతాం.
వీలుకాకపోతే 'రాను' అని చెబుతాం.
When someone asks, "Will you come to our house?' you say 'I will'.
If it is not possible, you say, "I will not".

'vaccu'

'వచ్చు'

(To know well, good at, happen, occur)

It is used with the auxiliary signifying permission, possibility or probability.

'vaccu' anē padānni mūḍu vidhālugā upayōgincukōvaccu.

'వచ్చు' అనే పదాన్ని మూడు విధాలుగా ఉపయోగించుకోవచ్చు.

The word 'vaccu' can be used in three ways :

1 mana śaktini teliyajēyaḍāniki
2 aunō kādō anumānamgā unnappuḍu
3 anumati aḍagaḍāniki.
1. మన శక్తిని తెలియజేయడానికి
2. ఔనో కాదో అనుమానంగా ఉన్నప్పుడు
3. అనుమతి అడగడానికి.
1. To express our ability or capacity
2. When in doubt 'yes' or 'no'.
3. To seek permission.

sāmardhyam telupuṭaku సామర్థ్యం తెలుపుటకు To express competence

nāku lekkalu bāgāvaccu.
నాకు లెక్కలు బాగావచ్చు.
I am good at mathematics.

nīku vaccunu kābaṭṭi ilā cebutāvu.
నీకు వచ్చును కాబట్టి ఇలా చెబుతావు.
You say that, since you know well.

nāku bommalu vēyaḍam kūḍā vaccu.
నాకు బొమ్మలు వేయడం కూడా వచ్చు.
I also know how to draw pictures.

nīku telugu cadavaḍam vaccunā? ani aḍigitē
ō ! nāku telugu cadavaḍam bāgā vaccu, ani cebutāvu.
నీకు తెలుగు చదవడం వచ్చునా? అని అడిగితే
'ఓ ! నాకు తెలుగు చదవడం బాగా వచ్చు', అని చెబుతావు.
When asked, "Do you know how to read Telugu",
you say, "O, I know very well how to read Telugu".

khaccitaṃgā ceppalēnappuḍu ఖచ్చితంగా చెప్పలేనప్పుడు When in doubt

sāyantram vāna rāvaccu, anē vākyamlō anumānam undi. khaccitaṃgā ceppalēmu.
సాయంత్రం వాన రావచ్చు, అనే వాక్యంలో అనుమానం ఉంది. ఖచ్చితంగా చెప్పలేము.
In a sentence like, 'It may rain in the evening'; there is an element of doubt. We cannot definitely say.

sumati rēpu vastundi. anṭē khaccitaṃgā vastundani mīku telusu.
సుమతి రేపు వస్తుంది. అంటే ఖచ్చితంగా వస్తుందని మీకు తెలుసు.
Sumati will come tomorrow. It means you know for certain that she will come tomorrow.

sumati rēpu rāvaccu. mīku anumānangā unnappuḍu rāvaccu ani cebutāru.
సుమతి రేపు రావచ్చు. మీకు అనుమానంగా ఉన్నప్పుడు రావచ్చు అని చెబుతారు.
Sumati may come tomorrow. You say that when you are not sure of her arrival.

ī pani eppuḍu pūrti avutundi?
ఈ పని ఎప్పుడు పూర్తి అవుతుంది?
When will this work be completed?

rēpaṭiki ī pani pūrti kāvaccu. anṭē kāvaccu, kākapōvaccu.
రేపటికి ఈ పని పూర్తి కావచ్చు. అంటే కావచ్చు, కాకపోవచ్చు.
It may be completed by tomorrow. It means it may or may not be completed.

rajani ippuḍu inṭlō unṭundā?
రజని ఇప్పుడు ఇంట్లో ఉంటుందా?
Will Rajani be now at her house?

inṭlōnē unḍavaccu.
ఇంట్లోనే ఉండవచ్చు.
Maybe, she is.

sāyantram tvaragā vastāvā? nēnu nītō māṭlāḍāli.
సాయంత్రం త్వరగా వస్తావా? నేను నీతో మాట్లాడాలి.
Will you come early in the evening? I have to talk to you.

sāyantram nāku ālasyam kāvaccu.
సాయంత్రం నాకు ఆలస్యం కావచ్చు.
I may be delayed in the evening.

Lakshmi peḷḷilō kalusukundām.
లక్ష్మి పెళ్ళిలో కలుసుకుందాం.
We shall meet at Lakshmi's wedding.

nēnu lakshmi peḷḷiki rākapōvaccu.
నేను లక్ష్మి పెళ్ళికి రాకపోవచ్చు.
I may not come for Lakshmi's wedding.

'galanu', 'vaccu' anē padālalō unna cinna tēḍā telustōndi kadā.
'గలను', 'వచ్చు' అనే పదాలలో ఉన్న చిన్న తేడా తెలుస్తోంది కదా.
You must be knowing the little difference in the use of 'galanu' and 'vaccu' (can and may).

rāgalanu - anēmāṭa khaccitamgā mī nirṇayānni teliyaparustundi.
'రాగలను' - అనేమాట ఖచ్చితంగా మీ నిర్ణయాన్ని తెలియపరుస్తుంది.
'Can come' indicates a decisive reply.

rāvaccu - anē māṭa rāvaccu, rākapōvaccu anē anumānānni teliyajēstundi.
'రావచ్చు' అనే మాట రావచ్చు, రాకపోవచ్చు అనే అనుమానాన్ని తెలియజేస్తుంది.
The word 'Rāvaccu' (likely to come) indicates doubt–'may come' or 'may not come'.

alāgē, 'rālēnanḍi' ani ceppāranukōnḍi. mīru khaccitamgā rāru anē artham vastundi
అలాగే, 'రాలేనండి' అని చెప్పారనుకోండి. మీరు ఖచ్చితంగా రారు అనే అర్థం వస్తుంది.
Similarly, if you say 'cannot come', you are sure you are not coming.

'rākapōvaccu' anṭē prayatnistē rāgalanu anē artham teliyajēstundi.
'రాకపోవచ్చు' అంటే ప్రయత్నిస్తే రాగలను అనే అర్థం తెలియజేస్తుంది.
The term "Rākapōvaccu" indicates 'I can come if I try'. (or I may not come.)

anumati aḍagaḍāniki kūḍā ī 'vaccu' anē padam upayōgistām.
అనుమతి అడగడానికి కూడా ఈ 'వచ్చు' అనే పదం ఉపయోగిస్తాం.
This word 'vaccu' (may) can also be used to seek permission.

sabhyata సభ్యత Etiquette

mēmu vastunnām ani khaccitamgā ceppaḍāniki̅, mēmu rāvaccunā?
ani maryādagā adagaḍāniki cālā tēḍā undi.
మేము వస్తున్నాం అని ఖచ్చితంగా చెప్పడానికీ, మేము రావచ్చునా?
అని మర్యాదగా అడగడానికి చాలా తేడా ఉంది.
There is a lot of difference between saying definitely "We are coming" and politely asking "May we come?"

ikkaḍa rāju ṭeliphōnulō elā māṭlāḍutunnāḍō vinanḍi.
ఇక్కడ రాజు టెలిఫోనులో ఎలా మాట్లాడుతున్నాడో వినండి.
Now hear Rāju's telephonic conversation.

halō!
హలో!
Hellō!

halō dayacēsi ramaṇanu pilustārā?
హలో, దయచేసి రమణను పిలుస్తారా?
Hello, will you please call Ramaṇa?

mīrevarō telusukōvaccunā?
మీరెవరో తెలుసుకోవచ్చునా?
May I know who is calling?

nēnu rāju nandī, ramaṇa mitruḍini.
నేను రాజు నండీ, రమణ మిత్రుడిని.
I am Rāju; a friend of Ramaṇa.

alāgā! lainulō unḍanḍi pilustānu.
అలాగా! లైనులో ఉండండి పిలుస్తాను.
I see! please hold the line.

alāgēnanḍī ! dhanyavādālu.

అలాగేనండీ ! ధన్యవాదాలు.

OK ! Thanks.

(ilānṭi sandarbhālalō dhanyavādālu teliyajēyaḍāniki ‘thānks’ anē inglīṣhu padam upayōgincaḍam manaku alavaṭaindi).

(ఇలాంటి సందర్భాలలో ధన్యవాదాలు తెలియజేయడానికి ‘థ్యాంక్స్’ అనే ఇంగ్లీషు పదం ఉపయోగించడం మనకు అలవాటయింది).

(In such contexts we are accustomed to using the English word ‘thanks’ as a substitute for ‘Dhanyavādamulu’.)

halō rājū !

హలో రాజూ !

Hellō Rāju!

halō ramaṇā, ninna baḍiki rālēdēm?

హలో రమణా, నిన్న బడికి రాలేదేం?

Hello Ramaṇā, why didn’t you come to school yesterday?

jvaram vaccindirā !

జ్వరం వచ్చిందిరా !

I had fever !

nēnī rōju mī inṭiki rāvaccunā?

నేనీ రోజు మీ ఇంటికి రావచ్చునా?

May I come to your house today?

ō ! tappakunḍā rā. nī kōsam eduru cūstunṭānu.

ఓ ! తప్పకుండా రా. నీ కోసం ఎదురు చూస్తుంటాను.

Yes, definitely; I will be waiting for you.

sarē.

సరే.

OK.

railvē sṭēṣan daggara

8. రైల్వే స్టేషన్ దగ్గర

Near the railway station

vimānāśryamlōnō, lēka railu sṭēṣanlōnō digutāru.
mī kōsam evarainā vastē antā bāgānē unṭundi.
vāritō kalasi vāri inṭiki veḷtāru. rākapōtē mīrē veḷḷāli kadā! appuḍu

విమానాశ్రయంలోనో, లేక రైలు స్టేషన్‌లోనో దిగుతారు.
మీ కోసం ఎవరైనా వస్తే అంతా బాగానే ఉంటుంది.
వారితో కలసి వారి ఇంటికి వెళ్తారు. రాకపోతే మీరే వెళ్ళాలి కదా! అప్పుడు:

When you alight from an aeroplane or a train, if someone comes to receive you, it will be nice. You can go along with him to his home. Otherwise, you have to manage on your own. Then :

tāksī !

టాక్సీ !

Tāxī !

ekkaḍiki veḷḷāli?
ఎక్కడికి వెళ్ళాలి?
Where do you want to go?

sōmājigūḍa.
సోమాజిగూడ.
Sōmajigūḍa.

mīṭaru mīda iravai ivvāli.
మీటరు మీద ఇరవై ఇవ్వాలి.
You have to pay Rs. 20 extra over the metre–charge.

enduku iravai rūpāyalu ekkuvivvāli?
ఎందుకు ఇరవై రూపాయలు ఎక్కువివ్వాలి?
Why should I pay Rs. 20/- extra?

dāri bāgā lēdu.
దారి బాగా లేదు.
The road is damaged.

lagēj marī ekkuvunṭē inkō iravai ivvāli.
లగేజ్ మరీ ఎక్కువుంటే ఇంకో ఇరవై ఇవ్వాలి.
If you have more luggage, you have to pay Rs. 20/- more.

vaddulē, inkō tāksīlō veḷtānu.
వద్దులే, ఇంకో టాక్సీలో వెళ్తాను.
No. I will engage another taxi.

ranḍi ranḍi... mīlānṭi vāru alā anṭē elā bābū?
రండి రండి... మీలాంటి వారు అలా అంటే ఎలా బాబూ?
Come sir, come....If people like you say like that how can we manage?

mēmū ikkaḍi vāḷḷamē. kotta mukhālu cūsi intinta aḍagālā ?
మేమూ ఇక్కడి వాళ్ళమే. కొత్త ముఖాలు చూసి ఇంతింత అడగాలా ?
We belong to this place. Seeing new faces, you shouldn't ask for more.

idigō inṭi nambaru. ikkaḍa āpu.

ఇదిగో ఇంటి నంబరు. ఇక్కడ ఆపు.

Here is the House Number. Stop here.

arē ! dāṭi vaccēśām. venakku tippu.

అరే! దాటి వచ్చేశాం. వెనక్కు తిప్పు.

My goodness ! We have crossed the house. Turn back.

ikkaḍa venakku tiragakūḍadanḍī ! avatali sandulōnci veḷdām.

ఇక్కడ వెనక్కు తిరగకూడదండీ ! అవతలి సందులోంచి వెళ్దాం.

Sir, we cannot turn back here! We have to go from the next lane.

sarē pada.

సరే పద.

OK. Proceed.

ā ! adigō ā gulābī rangu mēḍa daggara āpu.

ఆ ! అదిగో ఆ గులాబీ రంగు మేడ దగ్గర ఆపు.

Stop at that pink building.

sāmānu dincāvā ! idigō nī kirāyi.

సామాను దించావా! ఇదిగో నీ కిరాయి.

Have you put down the luggage? Take your fare.

idigōnḍi cillara.

ఇదిగోండి చిల్లర.

Please take this change.

paravālēdu. uncukō.

పరవాలేదు. ఉంచుకో.

It doesn't matter. Keep it.

bandhuvulatō
9. బంధువులతో
With relatives

iṇṭiki veḷḷāka, vāḷḷu manaku bandhuvulainā, snēhitulainā mana ātmīyatanu, vāḷḷatō manaku unna anubandhānnī telipē vidhaṁgā māṭlāḍāli.

ఇంటికి వెళ్ళాక, వాళ్ళు మనకు బంధువులైనా, స్నేహితులైనా మన ఆత్మీయతను, వాళ్ళతో మనకు ఉన్న అనుబంధాన్నీ తెలిపే విధంగా మాట్లాడాలి.

After reaching home, we must talk to them with love and affection whether they are relatives or friends, and move informally.

atta : vaccēśāvā ramaṇā! mī māmayya nī kōsam sṭēṣanku vaccārugā kanabaḍalēdā?

అత్త : వచ్చేశావా రమణా ! మీ మామయ్య నీ కోసం స్టేషన్‌కు వచ్చారుగా కనబడలేదా?

Atta (aunty) : How nice you have come, Ramaṇa! Your māmayya (uncle) went to the station to receive you. Didn't you see him?

ramaṇa: lēdattā ! nēnu sarāsari bayaṭaku vacci tāksī māṭlāḍukunnā.

రమణ : లేదత్తా ! నేను సరాసరి బయటకు వచ్చి టాక్సీ మాట్లాడుకున్నా.

Ramaṇa : No, Atta (auntie)! I straight away came out and engaged a taxi.

selavulu kadā! viparītamayina janam. kāsēpu nilabaḍi māmayya kōsam cūḍaḍānikē vīlu kālēdu.

సెలవులు కదా! విపరీతమైన జనం. కాసేపు నిలబడి మామయ్య కోసం చూడడానికే వీలు కాలేదు.

Holidays, you know! There was heavy rush of passengers. I could not wait and look for māmayya.

atta : kāḷḷu kaḍukkunirā. ivigō mancinīḷḷu. kāphī ivvanā, ṭī ivvanā?

అత్త : కాళ్ళు కడుక్కునిరా. ఇవిగో మంచినీళ్ళు. కాఫీ ఇవ్వనా, టీ ఇవ్వనా?

Atta : Have a wash. Here is drinking water. Would you like coffee or tea?



ramaṇa : māmayya rānī attā, pillalērī?

రమణ : మామయ్య రానీ అత్తా, పిల్లలేరీ?

Ramaṇa: Let māmayya come, Attā. Where are the children?

atta: adigō ā mūla nilabaḍi tongi tongi cūstunnāru.

అత్త : అదిగో ఆ మూల నిలబడి తొంగి తొంగి చూస్తున్నారు.

Atta : Look there. They are peeping from that corner.

ramaṇa : ēai cinnā, iṭurā ! nēnu bāvanirā.

రమణ : ఏయ్ చిన్నా, ఇటురా ! నేను బావనిరా.

Ramaṇa : Hey Cinna, come here. I am your Bava (brother–in–law).

abbō pāpanu nēnu cūḍanē lēdu. nī pērēmiṭi cinnī? dā...dā..

అబ్బో పాపను నేను చూడనే లేదు. నీ పేరేమిటి చిన్నీ? దా...దా..

O, I didn't notice papa (baby). What is your name, Cinni? Come..., Come....

atta : dāni pēru rājēśvari; rājī ani pilustunnām ramaṇā.

అత్త : దాని పేరు రాజేశ్వరి; రాజీ అని పిలుస్తున్నాం రమణా.

Atta : Her name is Rājēśwari. But we call her Rāji, Ramaṇā.

ramaṇa: pēru bāvundatta. mī tammuḍu ippuḍu ē klāsattā?
idivaraku selavulaku mī intiki vaccēvāḍu kadā?:

రమణ : పేరు బావుందత్త. మీ తమ్ముడు ఇప్పుడు ఏ క్లాసత్తా?
ఇదివరకు సెలవులకు మీ ఇంటికి వచ్చేవాడు కదా?:

Ramaṇa : The name is very good, Atta. In what standard is your brother studying? Earlier he used to come to your house during the holidays, is that not so?

atta : vāḍā? sūryam. ippuḍu tommidō taragati caduvutunnāḍu.

అత్త : వాడా? సూర్యం. ఇప్పుడు తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

Attha : Oh, that boy Sūryam. Now he is in the 9th standard.

ramaṇa: ayitē nā klāsē! nākannā peddvāḍanukuṇṭā?

రమణ : అయితే నా క్లాసే ! నాకన్నా పెద్దవాడనుకుంటా?

Ramaṇa : That means we both are in the same standard. I think he is older than I am.

atta : peddavāḍē kāni, ālasyangā baḷḷō vēśāru.

అత్త : పెద్దవాడే కాని, ఆలస్యంగా బళ్ళో వేశారు.

Atta: Yes, older. But he was admitted to school very late.

nuvvostunnāvani telisi vāḍū vastunnāḍulē.

నువ్వొస్తున్నావని తెలిసి వాడూ వస్తున్నాడులే.

Coming to know of your visit, he is coming here.

ramaṇa : ā ! nijangānā? bhalē bhalē. adigō māmayya vaccēśāru.

రమణ : ఆ ! నిజంగానా? భలే భలే. అదిగో మామయ్య వచ్చేశారు.

Ramaṇa : Is it so ! Hurrah for Sūryam. Very good. Look, māmayya has come back.

māmayya: ēmrā ramaṇā ! nī kōsam ippaṭivarakū plātfōrm antā tirigānu.

elā vaccāvu? illu tēliggā tēlisindā?

మామయ్య : ఏంరా రమణా ! నీ కోసం ఇప్పటివరకూ ప్లాట్‌ఫారం అంతా తిరిగాను.

ఎలా వచ్చావు? ఇల్లు తేలిగ్గా తెలిసిందా?

Māmayya : Hello Ramaṇa ! I virtually rummaged the entire platform looking for you. How did you come? Could you locate the house easily?

ramaṇa : anta mandilō kanabaḍarani vaccēśānu.
mīru nākōsam śramapaḍi antadūram vaccāru.
nēnakkaḍē unḍavalasindi. tappayindi.
రమణ: అంత మందిలో కనబడరని వచ్చేశాను.
మీరు నాకోసం శ్రమపడి అంతదూరం వచ్చారు.
నేనక్కడే ఉండవలసింది. తప్పయింది.

Ramaṇa : Thinking that it would be difficult to spot you in that rush, I came by a taxi car. You have taken the trouble of going to the station all the way for me.
I made a mistake. I should have stayed there itself.

māmayya : parvālēdu. īsari vaccinappuḍu

nuvvu digina kampārṭumenṭu daggarē unḍu.

మామయ్య : పరవాలేదు. ఈసారి వచ్చినప్పుడు

నువ్వు దిగిన కంపార్టుమెంటు దగ్గరే ఉండు.

Māmayya : It doesn't matter. When you come next time, stand near your compartment after alighting.

atta : adigō ramaṇā, sūryānni aḍigāvugā; vaccāḍu cūḍu.

అత్త : అదిగో రమణా, సూర్యాన్ని అడిగావుగా; వచ్చాడు చూడు.

Atta : Ramaṇā, you have asked for Sūryam; and there he is!

ramaṇa: rā sūryam ippuḍē nī gurinci aḍugutunnā. bāvunnāvā?

రమణ : రా, సూర్యం. ఇప్పుడే నీ గురించి అడుగుతున్నా. బావున్నావా?

Ramaṇa : Hello Sūryam, come on. We were just talking about you. How do you do?

sūryam : ā ! bāvunnānu.
సూర్యం : ఆ ! బావున్నాను.
Sūryam : Fine !

ramaṇa : ikkaḍikostunṭē nāku nuvvu bāgā gurtoccāvu.
kānī mī ūru   rāvālanṭē kaṣṭamayyēdi. ēmainā nuvvu rāvaḍam bāvundi.
రమణ : ఇక్కడికొస్తుంటే నాకు నువ్వు బాగా గుర్తొచ్చావు.
కానీ మీ ఊరు రావాలంటే కష్టమయ్యేది. ఏమైనా నువ్వు రావడం బావుంది.
Ramaṇa : When I was coming here, I remembered you very much.
It would be difficult for me to come to your village. Whatever it is, your visit is quite welcome, and most enjoyable.

sūryam : nuvvostunnāvani telisindi. vaccēśānu.
sarē gānī alā   tōṭalōki veḷdāmā?
సూర్యం : నువ్వొస్తున్నావని తెలిసింది. వచ్చేశాను.
సరే గానీ అలా తోటలోకి వెళ్దామా?
Sūryam : I came to know of your visit.
So I rushed off. That is all right. Shall we go into the garden?

ramaṇa : pada pada!
రమణ : పద పద!
Ramaṇa : Let us go; don't tarry!

atta : ippuḍēgadarā vaccāḍu? appuḍē tōṭalōki   veḷḷālā!
అత్త : ఇప్పుడేగదరా వచ్చాడు? అప్పుడే తోటలోకి వెళ్ళాలా!
Atta : He has come just now! What is the hurry to go to the garden?

ēmainā koncem tini veḷḷanḍi.
ఏమైనా కొంచెం తిని వెళ్ళండి.
Eat something and go.

ramaṇa : ippuḍē vastāmatta. rā sūryam.
రమణ : ఇప్పుడే వస్తామత్త. రా సూర్యం.
Ramaṇa : We will be back soon, atta. Come along, Sūryam.

hōṭalku veḷḷinappuḍu

10. హోటల్‌కు వెళ్ళినప్పుడు

When you go to a hotel



sarvar : ēm kāvālanḍi?
సర్వర్ : ఏం కావాలండి?
Server : What do you want, Sir?

bālu : ēmunnāyi?
బాలు : ఏమున్నాయి?
Bālu : What is available to eat?

sarvar : iḍlī, vaḍa, dōśa, upmā, pūri.
సర్వర్ : ఇడ్లీ, వడ, దోశ, ఉప్మా, పూరి.
Server : Iḍli, Vaḍa, Dōśa, Upmā, Pūri.

bālu : iḍlī vēḍigā undā?
బాలు : ఇడ్లీ వేడిగా ఉందా?
Bālu : Is iḍlī hot?

sarvar : lēdu. vaḍa vēḍigā undi.

సర్వర్ : లేదు. వడ వేడిగా ఉంది.

Server : No. Vaḍa is hot

bālu : ayitē okka plēṭu vaḍa, renḍu dōśalu tīsukurā.

బాలు : అయితే ఒక్క ప్లేటు వడ, రెండు దోశలు తీసుకురా.

Bālu : In that case, bring one plate Vaḍa and Dōśa two plates.

sarvar : dōśalu koncem ālasyamavutundanḍī.

సర్వర్ : దోశలు కొంచెం ఆలస్యమవుతుందండీ.

Server : Dōśa will take some time, Sir.

bālu : andukē vaḍa mundu tīsukurā!

బాలు : అందుకే వడ ముందు తీసుకురా!

Bālu : That is why bring Vaḍa first!

ānand : udayam vadina intḷō vaḍalē cēsindirā!

ఆనంద్ : ఉదయం వదిన ఇంట్లో వడలే చేసిందిరా!

Ānand : Vadina (sister–in–law) prepared Vaḍas this morning.

bālu : mari pūrī tindāmā?

బాలు : మరి పూరీ తిందామా?

Bālu : In that case shall we eat puri?

ānand : ikkaḍa upmā cālā bāvunṭundi.

ఆనంద్ : ఇక్కడ ఉప్మా చాలా బావుంటుంది.

Ānand : Upmā is very tasty here.

bālu : sarē renḍu upma tīsūkurā.

బాలు : సరే రెండు ఉప్మా తీసుకురా.

Bālu : OK then, bring two plates of upma.

pōstāphīski veḷḷinappuḍu
11. పోస్టాఫీస్‌కి వెళ్ళినప్పుడు
When you go to the post office

mīru konnisārlu pōsṭu āphīsuki veḷḷavalasi vastundi. pōsṭāphīsu anṭē tapālā kāryālayam. akkaḍa nunci mana uttarālu baṭvāḍā avutāyi. manī ārḍar pampistāmu

మీరు కొన్నిసార్లు పోస్టు ఆఫీసుకి వెళ్ళవలసి వస్తుంది. పోస్టాఫీసు అంటే తపాలా కార్యాలయం. అక్కడ నుంచి మన ఉత్తరాలు బట్వాడా అవుతాయి. మనీ ఆర్డర్ పంపిస్తాము.

Sometimes you may have to go to a post office. Post office is a place to arrange for transport and delivery of letters, money orders etc.

ānand : ēmanḍī nālugu kārḍulu, renḍu inlānḍ kavarlu kāvāli.

ఆనంద్ : ఏమండీ నాలుగు కార్డులు, రెండు ఇన్లాండ్ కవర్లు కావాలి.

Ānand : Hello, please give me four postcards and two Inland letters.

gumastā : ivigō
గుమస్తా : ఇవిగో
Clerk : Here they are.

ānand : alāgē revinyū sṭāmpulu āru kāvāli ivvanḍi.
ఆనంద్ : అలాగే రెవిన్యూ స్టాంపులు ఆరు కావాలి ఇవ్వండి.
Ānand : Also give me six revenue stamps.

gumastā: revenyū sṭāmpulu sṭāku lēdu rēpuranḍi.
గుమస్తా : రెవెన్యూ స్టాంపులు స్టాకు లేదు; రేపురండి.
Clerk : Revenue stamps are out of stock. Please come tomorrow.

ānand : nākīrōjē kāvāli. pōnī evarinainā pedda pōstāphīsuku pampinci teppincanḍi.
ఆనంద్ : నాకీరోజే కావాలి. పోనీ ఎవరినైనా పెద్ద పోస్టాఫీసుకు పంపించి తెప్పించండి.
Ānand: I need them today. If you don't mind, send someone to the head-post office to bring them.

gumastā : ippudu banṭrōtu lēḍu.
atanu vaccāka pampistānu. oka ganṭa taruvāta ranḍi.
గుమస్తా : ఇప్పుడు బంట్రోతు లేడు.
అతను వచ్చాక పంపిస్తాను. ఒక గంట తరువాత రండి.
Clerk : Office boy is not available now.
When he comes, I will send him. Please come after an hour.

ānand : sarē, nēnu kāni mā annayya kāni vastāmu.
ఆనంద్ : సరే నేను కాని మా అన్నయ్య కాని వస్తాము.
Ānand : OK. I will try to come, or send my elder brother.

tappakunḍā teppincanḍi.
తప్పకుండా తెప్పించండి
Please get them without fail.

gumastā : alāgē.
గుమస్తా : అలాగే.
Clerk : Sure!

pelḷiki veḷḷinappuḍu

12. పెళ్ళికి వెళ్ళినప్పుడు

When you attend a wedding

daggara bandhuvula inṭlō pelḷaitē entadūramainā veḷḷavalasindē kadā!
pelḷipandiṭlō idigō ilānṭi sambhāṣaṇalu eṭu cūsinā vinabaḍatāyi.

దగ్గర బంధువుల ఇంట్లో పెళ్ళయితే ఎంతదూరమైనా వెళ్ళవలసిందే కదా!
పెళ్ళిపందిట్లో ఇదిగో ఇలాంటి సంభాషణలు ఎటు చూసినా వినబడతాయి.

If there is a wedding in the house of our near relation, we attend it wherever it is celebrated. The guests indulge in this sort of conversation in the pandiri (Pandal or shāmiāna):

maga pelḷivāridi ē vūru?

మగ పెళ్ళివారిది ఏ వూరు?

To which place does the bridegroom's party belong?

nellūru
నెల్లూరు.
Nellōre.

peḷḷi koḍuku ēm udyōgam cēstāḍu?
పెళ్ళి కొడుకు ఏం ఉద్యోగం చేస్తాడు?
What is the bridegroom?

byānk āphīsar
బ్యాంక్ ఆఫీసర్
He is a bank officer.

ē vūrilō?
ఏ వూరిలో?
Where?

benguḷūrulō
బెంగుళూరులో
In Bangalore.

ērpāṭlu ghanangā unnāyi.
ఏర్పాట్లు ఘనంగా ఉన్నాయి.
Arrangements are excellent.

aunu. vanṭavāḷḷekkaḍi vāḷḷō gāni vanṭalannī goppagā unnāyi!
ఔను. వంటవాళ్ళెక్కడి వాళ్ళో గాని వంటలన్నీ గొప్పగా ఉన్నాయి !
Yes. I do not know wherefrom the cooks have come, all the preparations are delicious!

intakū peḷḷi enni ganṭalaku?
ఇంతకూ పెళ్ళి ఎన్ని గంటలకు?
By the by, when is the Muhūrtam?

rātri padi ganṭalaku.
రాత్రి పది గంటలకు.
At 10 P.M.

cālā rātravutundēmō ī cinna kānuka peḷḷikūturiki iccēsi veḷḷipōtānu.
చాలా రాత్రవుతుందేమో ఈ చిన్నకానుక పెళ్ళికూతురికి ఇచ్చేసి వెళ్ళిపోతాను.
I am afraid it will be too late. I will give this little gift to the bride and go.

sarē veḷḷanḍi. kāni nēnu unṭānu. nā snēhitulantā vastāru.
సరే వెళ్ళండి. కాని, నేను ఉంటాను. నా స్నేహితులంతా వస్తారు.
OK, you can go. I will stay on; all my friends will come.

mancidi.
మంచిది.
Good.

sarōjā ! nēnu lakshmini; nannu gurtupaṭṭalēdā?
సరోజా ! నేను లక్ష్మిని; నన్ను గుర్తుపట్టలేదా?
Sarōjā ! I am Lakshmi; didn't you recognise me?

ekkaḍō cūsinaṭlē undi anukunṭunnā; bāgā māripōyāvu?
ఎక్కడో చూసినట్లే ఉంది అనుకుంటున్నా; బాగా మారిపోయావు?
I am just thinking that I had seen you somewhere earlier. You have changed a lot!

nuvvū māripōyāvulē. mī cellelekkaḍa undi?
నువ్వూ మారిపోయావులే. మీ చెల్లెలెక్కడ ఉంది?
You too have changed. Where is your younger sister?

ē cellelū ratnā, lalitā?
ఏ చెల్లెలూ రత్నా, లలితా?
Which one—Ratnā or Lalitā?

lalitēgā nātōpāṭu cadivindi !
dāni sangatē aḍugutunnānu.
లలితేగా నాతోపాటు చదివింది !
దాని సంగతే అడుగుతున్నాను.
I think it is Lalita who studied with me!
I am asking about her only.

adi deharāḍūn skūllō ṭīcarugā panicēstōndi.
అది డెహరాడూన్ స్కూల్లో టీచరుగా పనిచేస్తోంది.
She is working as a teacher in a Dehra Doon school.

'kāni' anē padam gurinci telusukundām
13. 'కాని' అనే పదం గురించి తెలుసుకుందాం
Let us learn about the word 'kāni' (but, thereby)

manam ennō panulu cēyālanukuntām. anna samayāniki pūrti cēyalēmu. ā māṭa itarulaku artham ayēla ceppaḍāniki 'kāni', 'anduvalana' anē padāla sahāyam tīsukunṭām.

మనం ఎన్నో పనులు చేయాలనుకుంటాం. అన్న సమయానికి పూర్తి చేయలేము. ఆ మాట ఇతరులకు అర్థం అయేలా చెప్పడానికి 'కాని', 'అందువలన', అనే పదాల సహాయం తీసుకుంటాం.

We propose to do many things. We cannot complete them on time. To drive home this point we use words like 'kani' and 'anduvalana'(but and thereby).

sāyantram baḍi vadilāka kondaru snēhitulu māṭlāḍukunṭunnāru. vinanḍi.

సాయంత్రం బడి వదిలాక కొందరు స్నేహితులు మాట్లాడుకుంటున్నారు. వినండి.

After the school hours in the evening, some friends are conversing. Listen to it.

rādhā! ninna mā inṭiki vastānannāvu kāni rālēdu. enduvalana?

రాధా! నిన్న మా ఇంటికి వస్తానన్నావు కాని రాలేదు. ఎందువలన?

Rādhā ! you said you would come to our house yesterday. But you did not, why?

ninna adē samayāniki kamala mā inṭiki vaccindi. anduvalana nēnu rālēka pōyānu.

నిన్న అదే సమయానికి కమల మా ఇంటికి వచ్చింది. అందువలన నేను రాలేక పోయాను.

At the same time yesterday Kamala came to our house. That's why I could not make it.

rāmū ! ninna sinimāku veḷḷāvā ?

రాముా! నిన్న సినిమాకు వెళ్ళావా ?

Rāmū! Did you go to a movie yesterday?

veḷḷālanukunnānu kāni vāna vaccindi. anduvalana veḷḷalēkapōyānu.

వెళ్ళాలనుకున్నాను కాని వాన వచ్చింది. అందువలన వెళ్ళలేకపోయాను.

I thought of going, but it rained. So, I could not go.

rāṇī ! ninna ā pāṭham cadivāvā?

రాణీ! నిన్న ఆ పాఠం చదివావా?

Rāṇī ! Did you read that lesson yesterday?

ninna mā intiki cuttāloccāru. andukani caduvukōvadam vīlupadalēdu.

నిన్న మా ఇంటికి చుట్టాలొచ్చారు. అందుకని చదువుకోవడం వీలుపడలేదు.

Some relatives came to our house yesterday. So, it was not possible to read it.

sītā! rēpu guḍiki veḷdāmā?

సీతా! రేపు గుడికి వెళ్దామా?

Sīta ! Shall we go to the temple tomorrow?

rēpu nāku sangītam klāsu undi. andukani rālēnu.

రేపు నాకు సంగీతం క్లాసు ఉంది. అందుకని రాలేను.

I have a music class tomorrow. So, I cannot come.

rājī ! rēpu nēnu baḍiki rānu.

రాజీ ! రేపు నేను బడికి రాను.

Rājī ! I am not coming to school tomorrow.

endukani?

ఎందుకని?

Why?

Rēpu mā akka kūturi modaṭi puṭṭinarōju.

రేపు మా అక్క కూతురి మొదటి పుట్టినరోజు.

Tomorrow is the first birthday of my elder sister's daughter.

aitē mī akka vaccēsindā?

అయితే మీ అక్క వచ్చేసిందా?

You mean, your sister has come?

rālēdu rijarvēṣan dorakalēdu. rēpu vastundi.

రాలేదు. రిజర్వేషన్ దొరకలేదు. రేపు వస్తుంది

No. She could not get her train ticket reserved for her journey. She will come tomorrow.

pāpāyi naḍustunnadā, rāṇi?
పాపాయి నడుస్తున్నదా, రాణి?
Is the baby walking, Rāṇi?

inkā lēdu, ī madhya dāniki jvaram vaccindi.
ఇంకా లేదు, ఈ మధ్య దానికి జ్వరం వచ్చింది.
Not yet. She had fever recently.

puṭṭina rōju pāṭalu nīku vaccā?
పుట్టిన రోజు పాటలు నీకు వచ్చా?
Do you sing birthday songs?

vaccu rājī! kānī rēpu pāḍalēnu. endukaṇṭē pāḍitē daggu vastunnadi
వచ్చు, రాజీ! కానీ రేపు పాడలేను. ఎందుకంటే పాడితే దగ్గు వస్తున్నది.
Yes, Rājī! But I cannot sing tomorrow. Because when I try to sing I get cough.

nāku mī pāpanu cūḍaḍāniki rāvālani undi kāni rālēnu.
నాకు మీ పాపను చూడడానికి రావాలని ఉంది కాని రాలేను.
I would like to come and see your baby, but I cannot come.

enduku rālēvu.
ఎందుకు రాలేవు.
Why can't you come?

rēpu mēm ūru veḷtunnām.
రేపు మేం ఊరు వెళ్తున్నాం.
We are going to the village tomorrow.

ēdainā pani manaku vīlukākapōinā, okkokkappuḍu iṣṭam lēkapōinā cēstām.
alānṭi sandarbhālalō - 'ainā' anē padam upayōgistām.
ఏదైనా పని మనకు వీలుకాకపోయినా, ఒక్కొక్కప్పుడు ఇష్టం లేకపోయినా చేస్తాం
అలాంటి సందర్భాలలో- 'అయినా' అనే పదం ఉపయోగిస్తాం.
We perform a certain task even if it is not convenient for us or if we are disinclined to do it. In such cases we use the word "Ayinā" (though, but, however).

kinda iccina sambhāṣaṇalu cadavaṇḍi.

కింద ఇచ్చిన సంభాషణలు చదవండి.

Read the following conversations.

mīku ē sandarbhālalō 'ainā' anē māṭa upayōgapaḍutundō telustundi.

మీకు ఏ సందర్భాలలో 'అయినా' అనే మాట ఉపయోగపడుతుందో తెలుస్తుంది.

You will know the contexts in which the word "Ayinā" (however)can be used.

rangā ! rāju inṭiki veḷdāmā?

రంగా ! రాజు ఇంటికి వెళ్దామా?

Rangā! Shall we go to Rāju's house?

rāju inṭiki rāvaḍam nākiṣṭam lēdu

రాజు ఇంటికి రావడం నాకిష్టం లేదు.

I don't like to go to Rāju's house.

ainā mīrandarū veḷtunnārani vastunnā.

అయినా, మీరందరూ వెళ్తున్నారని వస్తున్నా.

However, since you are all going, I will go with you.

* * *

rādhā ninna bassulōnci paḍḍāvaṭagā, debba tagilindā?

రాధా నిన్న బస్సులోంచి పడ్డావటగా, దెబ్బ తగిలిందా?

It seems you fell from the bus yesterday. Were you hurt?

avunu. kāliki debba tagilindi. ainā alāgē baḍiki vaccānu.

అవును. కాలికి దెబ్బ తగిలింది. అయినా అలాగే బడికి వచ్చాను.

Yes. My leg was hurt. But I have somehow managed to come to school.

* * *

bālū ninna peḷḷiki veḷḷāvā?

బాలూ, నిన్న పెళ్ళికి వెళ్ళావా?

Bālū! Did you attend the wedding yesterday?

artharātri peḷḷi ani amma nannu vaddannadi.

అర్ధరాత్రి పెళ్ళి అని అమ్మ నన్ను వద్దన్నది.

No. As the wedding was at midnight, my mummy did not allow me to go.

nēnu veḷḷānu. bāgā nidra vaccindi. ainā peḷḷi cūḍaḍam kōsam akkaḍē unnānu.
నేను వెళ్ళాను. బాగా నిద్ర వచ్చింది. అయినా పెళ్ళి చూడడం కోసం అక్కడే ఉన్నాను
I attended. Though I was very sleepy, I stayed there to witness the wedding.

ī vidhangā mīku naccani pani cēyavalasi vastē anduku kāraṇālu ālōcinci mī mitrulatō māṭlāḍanḍi.
ఈ విధంగా మీకు నచ్చని పని చేయవలసి వస్తే అందుకు కారణాలు ఆలోచించి
మీ మిత్రులతో మాట్లాడండి.
Thus whenever you have to do something you don't like, think of the reasons for it and converse with your friends.

mana abhiprāyam teliyajēyaḍāniki ennō vidhālunnāyi. māṭlāḍutū unṭē avi telustāyi. kathalu caduvutunṭē telustāyi. kinda iccina konni sambhāṣaṇalu cūḍanḍi. kriyāpadānni renḍusārlu anaḍam valana ā pani entō samayam tīsukundanē artham vastundi.
మన అభిప్రాయం తెలియజేయడానికి ఎన్నో విధాలున్నాయి. మాట్లాడుతూ ఉంటే
అవి తెలుస్తాయి. కథలు చదువుతుంటే తెలుస్తాయి. కింద ఇచ్చిన కొన్ని సంభాషణలు చూడండి.
క్రియాపదాన్ని రెండుసార్లు అనడం వలన ఆ పని ఎంతో సమయం తీసుకుందనే అర్థం వస్తుంది.
There are many ways to express our opinion. As we speak, we come to know of them. We also get to know them if we read stories. Read the following dialogues. Repetition of the verb indicates the long time taken to finish the work.

rāmu vaccāḍā?
రాము వచ్చాడా?
Has Rāmu come?

lēdu. vāḍikōsam cūsi cūsi visigipōyānu.
లేదు. వాడికోసం చూసి చూసి విసిగిపోయాను.
No. I waited and waited for him and got vexed

ṭī ivvanā?
టీ ఇవ్వనా?
Like to drink tea?

abbō! madhyāhnam nuncī ṭī tāgi tāgi virakti puḍutōndi.
అబ్బో! మధ్యాహ్నం నుంచీ టీ తాగి తాగి విరక్తి పుడుతోంది.
O no! Drinking tea after tea from noon onwards, I have developed an aversion to it.

taruvāti katha ceppanā?
తరువాతి కథ **చెప్పనా?**
Shall I continue the story?

cālu cālu ā katha vini navvi navvi kaḍupunoppi vastōndi.
చాలు చాలు ఆ కథ విని నవ్వి నవ్వి కడుపునొప్పి వస్తోంది.
Enough, enough; listening to that story I had to hold my sides with laughter.

bābu nidralēcāḍā?
బాబు **నిద్రలేచాడా?**
Has the boy (babu) not woken up yet?

ā ! nī kōsam ēḍci ēḍci maḷḷī nidrapōyāḍu.
ఆ ! నీ కోసం ఏడ్చి ఏడ్చి మళ్ళీ నిద్రపోయాడు.
No. Having cried and cried for you, he fell asleep again.

māsṭāru ceppina padyālu rāśāvā?
మాస్టారు చెప్పిన పద్యాలు **రాశావా?**
Did you write the poems the teacher told you to?

ā, ippaṭi varakū rāsi rāsi cēyi noppipuḍutōndi.
ఆ, ఇప్పటి వరకూ రాసి రాసి చేయి నొప్పిపుడుతోంది.
Yes. I wrote and wrote till now; and my hand started paining.

lalita inṭiki veḷtunnām, vastāvā?
లలిత ఇంటికి వెళ్తున్నాం. **వస్తావా?**
We are going to Lalita's house. Would you like to come?

rānu; ippaṭikē naḍici naḍici kāḷḷu noppipuḍutunnāyi.
రాను; ఇప్పటికే నడిచి నడిచి కాళ్ళు నొప్పిపుడుతున్నాయి.
No. My legs are aching having walked and walked till now.

paina upayōgincina kriyāpadālaku dīrgham ivvaḍam marō vidhamaina bhāvaprakaṭana. mī uddēśyānni inkā balangā cebutundi.
పైన ఉపయోగించిన క్రియాపదాలకు దీర్ఘం ఇవ్వడం మరో విధమైన భావప్రకటన. మీ ఉద్దేశ్యాన్ని ఇంకా బలంగా చెబుతుంది.
Another way of expressing our feelings and opinions is by ending the above verbs with a long letter (consonant). That usage will emphasise the meaning.

cūsī cūsī visigipōyānu. navvī navvī kaḍupu noppi vastōndi.
చూసీ చూసీ విసిగిపోయాను. నవ్వీ నవ్వీ కడుపు నొప్పి వస్తోంది.
Having seen and seen (cūsī, cūsī) I am tired. Having laughed and laughed (navvī, navvī), my stomach is aching.

ēḍcī ēḍcī nidrapōyāḍu. rāsī rāsī cēyi noppeḍutōndi.
ఏడ్చీ ఏడ్చీ నిద్రపోయాడు. రాసీ రాసీ చేయి నొప్పెడుతోంది.
Having cried and cried (ēdcī, ēdcī) he fell asleep. Having written and written (rāsī, rāsī) my hand started paining.

ēdainā oka pani manaku āścaryam kaligēnta venṭanē jarigitē
ఏదైనా ఒక పని మనకు ఆశ్చర్యం కలిగేంత వెంటనే జరిగితే
When something happens in quick succession

bālu eppuḍu vaccāḍu?
బాలు ఎప్పుడు వచ్చాడు?
When did Bālu come"?

nuvvu alā veḷḷāvō lēdō bālu vaccāḍu.
నువ్వు అలా వెళ్ళావో లేదో బాలు వచ్చాడు.
No sooner had you gone out than Bālu arrived .

railubanḍi saraina samayāniki veḷḷindā?
రైలుబండి సరైన సమయానికి వెళ్ళిందా?
Did the train leave the platform on time?

vāḷḷu railu ekkārō lēdō railu kadilindi.
వాళ్ళు రైలు ఎక్కారో లేదో రైలు కదిలింది.
As soon as they boarded the train, it started.

adēmiṭi, taḍisi vaccāru? mī inṭi daggara vāna kurustunnadā?
అదేమిటి, తడిసి వచ్చారు? మీ ఇంటి దగ్గర వాన కురుస్తున్నదా?
How come, you are drenched! Was it raining in your area?

ilā bayaṭa aḍugu peṭṭāmō lēdō vāna paṭṭukundi.
ఇలా బయట అడుగు పెట్టామో లేదో వాన పట్టుకుంది.
No sooner had we stepped out than it started raining.

ranḍi bhōjanam cēddām.
రండి భోజనం చేద్దాం.
Come, let us have our lunch.

vaddu, alā tinnāmō lēdō ilā vaccēśām.
వద్దు, అలా తిన్నామో లేదో ఇలా వచ్చేశాం.
No. As soon as we finished eating, we came rushing.

edutivāri prāmukhyata teliyajēyaḍāniki
ఎదుటివారి ప్రాముఖ్యత తెలియజేయడానికి
To give due importance to the person spoken to

peḷḷiki veḷḷāvā?
పెళ్ళికి వెళ్ళావా?
Did you go to the wedding?

mīru tīsuku veḷḷakunḍā elā veḷtām?
మీరు తీసుకు వెళ్ళకుండా ఎలా వెళ్తాం?
How can we go without your taking us?

bhōjanam cēśārā?

భోజనం చేశారా?

Have you had your food?

nuvvu rākunḍā elā cēstām!

నువ్వు రాకుండా ఎలా చేస్తాం!

Without you, how can we eat!

mātạlni mārci ceppaḍam

14. మాటల్ని మార్చి చెప్పడం

Twisting the words

eppuḍū mātḷādē mātạlē cinna cinna mārpulatō vēru vēru arthālanu istāyi. cūḍanḍi :

ఎప్పుడూ మాట్లాడే మాటలే చిన్న చిన్న మార్పులతో వేరు వేరు అర్థాలను ఇస్తాయి.చూడండి :

The words we commonly use when twisted give a different meaning. Read the following sentences :

"idi manci pustakam", ani mī abhiprāyam cebutunnāru.

“ఇది మంచి పుస్తకం”, అని మీ అభిప్రాయం చెబుతున్నారు.

‘This is a good book’. By this, you are expressing your opinion about the book.

"idi manci pustakamēnā?" ani mī mitruḍi abhiprāyam aḍugutunnāru.

“ఇది మంచి పుస్తకమేనా?” అని మీ మిత్రుడి అభిప్రాయం అడుగుతున్నారు.

“Is it a good book?” By this you are asking your friend’s opinion.

identa manci pustakamō kadā!

antē mī abhiprāyamtō mī mitruḍini kūḍā kalupukunṭunnāru.

ఇదెంత మంచి పుస్తకమో కదా !

అంటే మీ అభిప్రాయంతో మీ మిత్రుడిని కూడా కలుపుకుంటున్నారు.

‘What a good book it is!’ By expressing your opinion thus, you are involving your friend also.

ī rōju eppaṭiki marcipōlēmu, anēdi mī abhiprāyam.

ఈ రోజు ఎప్పటికి మర్చిపోలేము, అనేది మీ అభిప్రాయం.

‘We will never forget this day". This is your opinion.

ī rōju eppaṭikainā maruvagalamā !

eduṭivārini kūḍā mītō kalupukuni mātḷāḍutunnāru.

ఈ రోజు ఎప్పటికైనా మరువగలమా !

ఎదుటివారిని కూడా మీతో కలుపుకుని మాట్లాడుతున్నారు.

‘Can we ever forget this day?’ By this you are involving others, too.

udā ఉదా: Eg.

mīku oka viṣayam paṭla khaccitamaina abhiprāyam unnapuḍu ilā ceppāli.

మీకు ఒక విషయం పట్ల ఖచ్చితమైన అభిప్రాయం ఉన్నప్పుడు ఇలా చెప్పాలి.

If you have a precise opinion about a thing, you should say:



"ī tōṭa bāvundi"
“ఈ తోట బావుంది”.
“This garden is pleasant”.

inkā cūḍalēdu, koncem sandēham undanukōnḍi.
ī tōṭa bāvunṭundā?" ani aḍagāli.
ఇంకా చూడలేదు, కొంచెం సందేహం ఉందనుకోండి.
“ఈ తోట బావుంటుందా?” అని అడగాలి.
Suppose you haven’t seen the garden yet, and have a doubt about its beauty, you should say, “Is this garden pleasant?’.’

mīkū cālā bāvundi. mī mitrulaku kūḍā bāvunṭundani mīku telusu. appuḍu
మీకు చాలా బావుంది. మీ మిత్రులకు కూడా బావుంటుందని మీకు తెలుసు. అప్పుడు
You liked the garden. You know your friends also will find it good. Then you say,

"ī tōṭa enta bāvundō kadū"! anali.
“ఈ తోట ఎంత బావుందో కదూ’ ! అనాలి.
‘A nice garden, isn’t it?’.

ē viṣayamainā spaṣṭangā ceppāli.
ఏ విషయమైనా స్పష్టంగా చెప్పాలి.
Be precise in your statements.

inkō sangati ēmiṭanṭē, oka viṣayam ceppālanukuni mitruḍini kalusukunṭām.
ఇంకో సంగతి ఏమిటంటే, ఒక విషయం చెప్పాలనుకుని మిత్రుడిని కలుసుకుంటాం.
Another point is this. We meet a friend with the intention of telling him something.

kāni ā sangati sariggā ceppamu.
కాని ఆ సంగతి సరిగ్గా చెప్పము.
But we say it vaguely.

rēpu nā puṭṭina rōju vēḍuka, tappakunḍā rā anṭāmu.
ekkaḍiki rāvālō ceppaḍam marcipōtāmu.
'రేపు నా పుట్టిన రోజు వేడుక, తప్పకుండా రా' అంటాము.
ఎక్కడికి రావాలో చెప్పడం మర్చిపోతాము.
'Tomorrow is my birthday. Please come without fail'.
By saying that, we clearly forgot to tell them when and where to come.

"rēpu tappaka rāvāli marcipōvaddu".
"రేపు తప్పక రావాలి మర్చిపోవద్దు".
"Come tomorrow. Do not forget."

ekkaḍiki rāvālō ceppalēdu. ceppakunḍā vaḷḷu elā vastāru?
ఎక్కడికి రావాలో చెప్పలేదు. చెప్పకుండా వాళ్ళు ఎలా వస్తారు?
It is vague as it does not mention the time and place. How can they come, otherwise?

"ādivāram, mana ramaṇa inṭlō kaluddām".
"ఆదివారం మన రమణ ఇంట్లో కలుద్దాం".
"We will meet at our Ramaṇa's house on Sunday."

enni ganṭalakō ceppalēdu. vaḷḷu ē samayāniki vastāru?
ఎన్ని గంటలకో చెప్పలేదు. వాళ్ళు ఏ సమయానికి వస్తారు?
It is not proper as it does not mention time. At what time do they come?

kanuka mukhyamaina viṣayam nokki ceppāli.
కనుక ముఖ్యమైన విషయం నొక్కి చెప్పాలి.
Therefore we have to stress the important point.

" ī rōju sāyantram āru gaṇṭalaku railvē sṭēṣankurā! maraci pōvaddu.
sariggā āru gaṇṭalaku". ilā spaṣṭangā ceppāli.

“ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు రైల్వే స్టేషన్‌కురా! మర్చి పోవద్దు.
సరిగ్గా ఆరు గంటలకు”. ఇలా స్పష్టంగా చెప్పాలి.

Try to be precise in your statement :

“Come to the railway station at 6 o’ clock this evening. Don’t forget. At 6 p.m. sharp”.

mīru ēdainā ceppēṭappuḍu ā viṣayam spaṣṭangā unnadā, lēdā gamanincukōnḍi.

మీరు ఏదైనా చెప్పేటప్పుడు, ఆ విషయం స్పష్టంగా ఉన్నదా, లేదా గమనించుకోండి.

So, when you say something, you should check if your statement is precise and very clear.

nokki ceppaḍam నొక్కి చెప్పడం To stress a point

manam māṭlāḍē vidhānānni baṭṭi arthālu māripōtāyi. manam ē padānni nokki cebutunnāmō, vākyānni ekkaḍa virici cebutunnāmō, ē padāniki prāmukhyata ivvakunḍā dāṭavēstunnāmō telusukōnḍi. kinda iccina vākyam cūḍanḍi:

మనం మాట్లాడే విధానాన్ని బట్టి అర్థాలు మారిపోతాయి. మనం ఏ పదాన్ని నొక్కి చెబుతున్నామో, వాక్యాన్ని ఎక్కడ విరిచి చెబుతున్నామో, ఏ పదానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా దాటవేస్తున్నామో తెలుసుకోండి. కింద ఇచ్చిన వాక్యం చూడండి:

The meanings of sentences will change as per the manner in which we speak them. When we speak we must know which word needs to be stressed, where we should pause or break the sentence, and which word we are overlooking. Read the following sentence:

"ā pani nāku ceppaku".

“ఆ పని నాకు చెప్పకు”.

‘Don’t assign me that work’.

'ā' pani nāku ceppaku.
'ā' pratyēkangā ceppaḍam valana ā okka pani mātram ceppavaddu, ani artham vastundi.
‘ఆ’ పని నాకు చెప్పకు.
‘ఆ’ ప్రత్యేకంగా చెప్పడం వలన ఆ ఒక్క పని మాత్రం చెప్పవద్దు, అని అర్థం వస్తుంది.
‘That work’? Don’t assign it to me.
By breaking the sentence, it means that ‘Do not assign me that particular work’.

'nāku' anē padānni pratyēkangā ceppaḍam valana ā pani inkevarikainā ceppu. nāku mātram ceppaku.
‘నాకు’ అనే పదాన్ని ప్రత్యేకంగా చెప్పడం వలన ఆ పని ఇంకెవరికైనా చెప్పు. నాకు మాత్రం చెప్పకు.
By mentioning the word 'me', particularly with a stress, it may mean "assign that work to anybody else, but not to me".

inkō udāharaṇa cūḍanḍi:
ఇంకో ఉదాహరణ చూడండి.
Take another example :

'nēnu ninnu rammannānā'!
‘నేను’ నిన్ను రమ్మన్నానా’ !
"Did 'I' ask you to come!"

nēnu rammanalēdu. inkevarannārō anē artham vastundi.
నేను రమ్మనలేదు. ఇంకెవరన్నారో అనే అర్థం వస్తుంది.
It may mean, 'I did not ask you to come. I do not know who asked you'.

nēnu 'ninnu' rammannānā?
నేను ‘నిన్ను’ రమ్మన్నానా?
"Did I ask 'you' to come?"

ninnu rammanalēdu. inkokarini anē artham vastundi.
నిన్ను రమ్మనలేదు. ఇంకొకరిని అనే అర్థం వస్తుంది.
It may mean, "I did not ask you to come; but someone else".

* * *

anukunnaṭlu jaragakapōtē
అనుకున్నట్లు జరగకపోతే
If something does not transpire as intended

mīru mī snēhituḍi daggara ō pustakam tīsukunṭāru. cadivi rēpu istānani cebutāru. kāni ivvalēḍu. appuḍu mīrilā anāli.

మీరు మీ స్నేహితుడి దగ్గర ఓ పుస్తకం తీసుకుంటారు. చదివి రేపు ఇస్తానని చెబుతారు. కాని ఇవ్వలేదు. అప్పుడు మీరిలా అనాలి:

You borrow a book from your friend. You promise to read and return it the next day. But you fail to do so. Then you say like this:

chaduvagalanēmō anukunnānu, kānī caduvalēkapōyānu. cadivi rēpu tappakunḍā istānu
చదువగలనేమో అనుకున్నాను, కానీ చదువలేకపోయాను. చదివి రేపు తప్పకుండా ఇస్తాను.
I thought I could read it; but faild to do so. I will read and return it tomorrow without fail.

sumati vaccindā?
సుమతి వచ్చిందా?
Has Sumathi come?

vastundēmō anukunnānu, inkā rālēdu.
వస్తుందేమో అనుకున్నాను, ఇంకా రాలేదు.
I thought she would come, but has not come yet.

ī rōju mīru vākinguku veḷḷalēdā?
ఈ రోజు మీరు వాకింగ్‌కు వెళ్ళలేదా?
Didn’t you go for a walk today?

vāna vastundēmōnani veḷḷalēdu.
వాన వస్తుందేమోనని వెళ్ళలేదు.
Thinking that it might rain I did not go.

kṛuṣṇa vaccāḍani ceppāvu, kāni inkā rālēdu?
కృష్ణ వచ్చాడని చెప్పావు, కాని ఇంకా రాలేదు?
You said that Krishna had come, but he has not come till now.

ī rōjē vastānannāḍu. vaccāḍēmō anukunnānu.

ఈ రోజే వస్తానన్నాడు. వచ్చాడేమో అనుకున్నాను.

He had said he would positively come today. That is why I thought he might have come.

sīta inṭlō unnadā?

సీత ఇంట్లో ఉన్నదా?

Is Sita in the house?

sīta lēdamma.

సీత లేదమ్మ.

No. Sīta is not in the house.

sīta unṭundēmōnani vaccānu. inkōsāri vastānu.

సీత ఉంటుందేమోనని వచ్చాను. ఇంకోసారి వస్తాను.

I came thinking that she would be in the house. All right, I will come again.

praśnalu
15. ప్రశ్నలు
Questions

aḍigi telusukōṇḍi.

అడిగి తెలుసుకోండి.

Ask and know.

mīru ēdainā telusukōvālanṭē aḍagāli.

మీరు ఏదయినా తెలుసుకోవాలంటే అడగాలి.

You need asking to know anything.

aḍagaḍāniki sandēhistē mī anumānālu mīlōnē unḍipōtāyi. ā praśnalaku samādhānamulu eppaṭikī mīku teliyavu. andukē aḍigi telusukōṇḍi.

అడగడానికి సందేహిస్తే మీ అనుమానాలు మీలోనే ఉండిపోతాయి. ఆ ప్రశ్నలకు సమాధానములు ఎప్పటికీ మీకు తెలియవు. అందుకే అడిగి తెలుసుకోండి.

If you hesitate to ask, you will never know the answers to your doubts. That is why ask and get your doubts cleared.

evaru?	enduku?	eppuḍu?	ekkaḍa?	elā?
ఎవరు?	ఎందుకు?	ఎప్పుడు?	ఎక్కడ?	ఎలా?
Who?	Why?	When?	Where?	How?

ī aidu māṭala upayōgam telusukōṇḍi.

ఈ అయిదు మాటల ఉపయోగం తెలుసుకోండి.

These are known as four W's and H.

Now try to know their meanings and application.

āme evaru?

ఆమె ఎవరు?

Who is she?

āme anjali.

ఆమె అంజలి.

She is Anjali.

ekkaḍa nunci vaccāru?

ఎక్కడ నుంచి వచ్చారు?

Where is she from?

rājamanḍri nunci vaccāru.

రాజమండ్రి నుంచి వచ్చారు.

She is from Rājahmunḍry.

akkaḍa ēmi cēstāru?

అక్కడ ఏమి చేస్తారు?

What does she do there?

yōgā taragatulu nirvahistāru.

యోగా తరగతులు నిర్వహిస్తారు.

She conducts Yōgā classes.

ikkaḍaku enduku vaccāru?
ఇక్కడకు ఎందుకు వచ్చారు?
Why has she come here?

mana baḍilō yōgā gurinci ceppaḍāniki.
మన బడిలో యోగా గురించి చెప్పడానికి.
To give a talk on Yōgā in our school.

* * *

ēdi ēmainā ā pani jaragāli ani ceppaḍāniki ilā anṭāmu:
ఏది ఏమైనా ఆ పని జరగాలి అని చెప్పడానికి ఇలా అంటాము:
To express the view 'Come what may, that should be done', we say:

unna ādāyamantā peṭṭi ā billulu kaṭṭēstē migatā kharculakēm migulutundi?
ఉన్న ఆదాయమంతా పెట్టి ఆ బిల్లులు కట్టేస్తే మిగతా ఖర్చులకేం మిగులుతుంది?
If we spend all the income to pay the bills, what about the other expenses?

migilinā, migalakapōinā, manam tinnā tinakapōinā vāḷḷaku ā ḍabbu kaṭṭāli.
మిగిలినా. మిగలకపోయినా, మనం తిన్నా తినకపోయినా వాళ్ళకు ఆ డబ్బు కట్టాలి.
We have to pay the bills whether something remains or not and whether we eat or not.

vāḍu ilānṭi pani cēśāḍantē nammalēkapōtunnā.
వాడు ఇలాంటి పని చేశాడంటే నమ్మలేకపోతున్నా.
I could not just believe that he had done such a thing.

nuvvu namminā nammakapōinā adi nijam!
నువ్వు నమ్మినా నమ్మకపోయినా అది నిజం!
Believe it or not, that is the truth!

nīkēm ennainā cebutāvu. kāni nāku vīlu paḍāli kadā!
నీకేం ఎన్నయినా చెబుతావు. కాని నాకు వీలు పడాలి కదా!
You say so many things, what do you lose? But it should be convenient to me.

nīku vīlu paḍinā paḍakapōinā, ā pani cēyaḍam nī bādhyata.
నీకు వీలు పడినా పడకపోయినా, ఆ పని చేయడం నీ బాధ్యత.
Convenient or not, it is your duty to do that work.

vāḷḷu vaccinā rākapōinā manam pilavāli.
వాళ్ళు వచ్చినా రాకపోయినా మనం పిలవాలి.
Whether they come or not , we have to invite.

oka pani cēyalēkapōtē kanīsam marokaṭainā cēyālanē sandarbhamlō
ఒక పని చేయలేకపోతే కనీసం మరొకటైనా చేయాలనే సందర్భంలో
To do at least something else if onething cannot be done.

akkā ! nēnu mī gṛuhapravēśāniki rālēnu.
అక్కా! నేను మీ గృహప్రవేశానికి రాలేను.
Sister(Akkā), I cannot attend your house–warming ceremony.

gṛuhapravēśāniki rākapōtē rākapōyāvu gāni ammāyi peḷḷikainā rā!
గృహప్రవేశానికి రాకపోతే రాకపోయావు గాని అమ్మాయి పెళ్ళికైనా రా!
If you do not want to come for house–warming, don't come; but attend at least the wedding of my daughter.

ammā, nāku ākaligā lēdu, annam tinalēnu.
అమ్మా, నాకు ఆకలిగా లేదు అన్నం తినలేను.
Mummy, I am not hungry. I cannot eat food.

annam tinakapōtē tinakapōyāvu gāni pālainā tāgu.
అన్నం తినకపోతే తినకపోయావు గాని పాలైనా తాగు.
If you don't want to eat do not eat, but at least drink milk.

ammā ! nēnu sīta intiki veḷtunnā.
అమ్మా ! నేను సీత ఇంటికి వెళ్తున్నా.
Mummy, I am going to Sita's house.

veḷtē veḷḷāvugānī sāyantrāniki tirigi rā!
వెళ్తే వెళ్ళావుగానీ సాయంత్రానికి తిరిగి రా!
If you want to go you can go. But come back by evening.

ilā ceppālanṭē ilānṭivi ennō andamaina vākyālu, arthavantamaina vākyālu mana bhāṣalo unnāyi. Telugu nērcukuni, telugu pustakālu caduvutū unṭē, māṭlāḍutū unṭē mīku annī bāgā telustāyi.

ఇలా చెప్పాలంటే ఇలాంటివి ఎన్నో అందమైన వాక్యాలు, అర్థవంతమైన వాక్యాలు మన భాషలో ఉన్నాయి. తెలుగు నేర్చుకుని, తెలుగు పుస్తకాలు చదువుతూ ఉంటే, మాట్లాడుతూ ఉంటే మీకు అన్నీ బాగా తెలుస్తాయి.

There are so many beautiful expressions in the Telugu language. Learn Telugu and read Telugu books; and if you practise speaking in Telugu, you will know many things.

tēṭa tēṭa telugu māṭa tīyanaina telugu māṭa.
తేట తేట తెలుగు మాట తీయనైన తెలుగు మాట.
Telugu is lucid, Telugu is sweet.

manasārā nērcukōnḍi. tanivi tīrā māṭlāḍanḍi.
మనసారా నేర్చుకోండి. తనివి తీరా మాట్లాడండి.
Learn it earnestly and willingly. Speak in melodious Telugu to your heart's content.

telu gadēla yanna, dēśambu telugēnu
telugu vallabhunḍa, telugokanḍa,
yella nrupula goluva neṛugavē bāsāḍi
dēśabhāṣalandu telugu lessa.

తెలు గదేల యన్న, దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ, తెలుగొకండ,
యెల్ల నృపుల గొలువ నెఱుగవే బాసాడి
దేశభాషలందు తెలుగు లెస్స.

If you ask why Telugu, it is
the Telugu land,
I am a Telugu king, and a Telugu man;
Speak Telugu compelling
admiration of all kings;
Telugu is the sweetest of all
languages of the country.